




# వార్తా ప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 161 | ది.28-8-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి



**హైదరాబాద్,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. సెప్టెంబర్ 3 నుంచి 25 వరకు కుమార్తె పుట్టినరోజు కోసం యూకే వెళ్లేందుకు ఆయన కోర్టు అనుమతి కోరారు. కాగా, పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబర్, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

## దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలి...

# అపచారాలకు చోటు ఉండకూడదు : సిఎం చంద్రబాబు

### దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

● బలవంతపు మత మార్పిడులు ఆగాలి....అన్యమతస్థులు రాకూడదు ● భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ● టెంపుల్ టూరిజం ప్రమోషన్ కోసం మూడు శాఖల మంత్రులతో కమిటీ ● దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో అదనంగా మరో ఇద్దరికి అవకాశం ● నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేలు భృతి ● నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు ఉండేలా చర్యలు ● దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు ● దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు



**అమరావతి,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలని, అపచారాలకు చోటు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భక్తులు ప్రశాంతత కోసం, తమ బాధలు దేవుడితో చెప్పుకోవడం కోసం గుళ్లకు వస్తారని...అలాంటి వారికి మంచి దర్శనం, చక్కటి వాతారణం కల్పించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ కుటుంబమైనా పుణ్యక్షేత్రానికి వస్తే ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని అన్నారు. దేవాదాయ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ఎక్కడా బలవంతపు మత మార్పిడులు ఉండకూడదని....ఆ దిశగా దేవాదాయ శాఖ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పటిష్టమైన చర్యల ద్వారా బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవచ్చని అన్నారు. అదే విధంగా దేవాలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదని చెప్పారు . ఏ మతంలో అయినా భక్తుల మనోభావాల ముఖ్యమని సిఎం అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా దేవాదాయ శాఖ అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. సులభతర దర్శనం, దేవాలయాల్లో పరిశుభ్రత, నాణ్యమైన సేవలు, బస చేయడానికి అనువైన కాటేజ్ లు, గదులు ఉండాలని అన్నారు. భక్తుల జేబులు ఖాళీ చేసే విధంగా కాకుండా, భక్తులు ఇష్టంగా అక్కడ గడిపే పరిస్థితి కల్పించాలని అన్నారు. టెంపుల్ టూరిజంకు మన దగ్గర అనేక అవకాశాలు ఉన్నాయని...వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో రావాలని సిఎం కోరారు. రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం దేవాదాయ శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో అదనంగా మరో ఇద్దరికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. రూ. 20 కోట్లు కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 15 మంది బోర్డు సభ్యులుగా ఉంటారు. దీన్ని 17కు పెంచనున్నారు. ఇలా అన్ని ట్రస్ట్ బోర్డులలో ఇద్దరు చొప్పున అదనంగా సభ్యులను సంఖ్యను పెంచనున్నారు. ట్రస్ట్ బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీ బ్రాహ్మణుడు తప్పకుండా ఉండేలా చూస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు సభ్యుల సంఖ్యను పెంచి వారికి అవకాశం కల్పించనున్నారు. అదేవిధంగా రూ. 10 వేలు వేతనం పొందే అర్చకులకు ఇకపై రూ. 15 వేలు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయం ద్వారా 1683 మంది లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వం పై ఏటా రూ. 10 కోట్ల భారం పడుతుంది. అదేవిధంగా దూపదీప నైవేద్యాలకు దేవాలయాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ సిఎం నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ఏడాదికి రూ. 32 కోట్ల అదనపు భారం పడుతుంది. వేద విద్య చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకు రూ. 3 వేలు భృతి ఇవ్వాలని సిఎం సూచించారు. నాయీ బ్రాహ్మణులకు కనీసం వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసుకున్న రోజును దేవాదాయ శాఖపరంగా గుర్తించి నిర్వహించేందుకు సిఎం నిర్ణయం తీసుకున్నారు. ఆర్యవైశ్య సంఘాల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సిజిఎఫ్ క్రింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా గత ప్రభుత్వం కొన్ని పనుల ప్రతిపాదించింది అయితే అందులో కొన్ని పట్టాలెక్కగా...కొన్ని పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికే మొదలైన పనులను పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు. ఇదే సందర్భంలో ప్రారంభం కాని పనులను నిలిపివేసి మరో సారి వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సిజిఎఫ్ క్రింద 243 పనులు ప్రారంభం కాలేదు. అలాగే టిటిడి శ్రీవాణి ట్రస్ట్ కింద వివిధ ప్రాంతాల్లో తలపెట్టిన 1797 దేవాలయాల పనులు ప్రారంభం కాలేదు. వీటిని నిలిపివేయాలని సిఎం ఆదేశించారు. శ్రీవాణి ట్రస్ట్ కింద చేపట్టే దేవాలయాలు, ఇతర నిర్మాణాల పై చర్చించి...అవసరం అయితే వాటికి కేటాయించే నిధులు పెంచి పనులు ప్రారంభిద్దాం అని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో పల్లెల్లో, వాడల్లో శ్రీవాణి ఆలయ నిర్మాణం ట్రస్ట్ ద్వారా రూ. 10 లక్షలు ఇచ్చేవారు. వీటితో ఆలయాల నిర్మాణాలు సాధ్యం కావడం లేదని అధికారులు వివరించారు.

# గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి

### స్పీడ్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



● 32 ఎకరాల్లో భవనాల నిర్మాణానికి నిర్ణయం
● రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్లు
● 22 జిల్లాల్లో జిల్లా సమాఖ్య భవనాలకు ఎకరం చొప్పున స్థలం
● వచ్చే ఏడాదిలోపు కొత్తగా 15 నర్సింగ్ కాలేజీ భవనాలు

**హైదరాబాద్,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లోని గోషామహల్ లో ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వేగవంతం చేయాలని చెప్పారు. గోషా మహల్ లోని పోలీస్ స్టేడియం, పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్సు దాదాపు 32 ఎకరాల స్థలముంది. ప్రస్తుతం పోలీస్ విభాగం అధ్వర్యంలో ఉన్న ఈ స్థలాన్ని వెంటనే వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడే ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) ప్రణాళికలో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్పీడ్ జాబితాలో ఉన్న 19 పనుల్లో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం, 15 కొత్త నర్సింగ్ కాలేజీలు, 28 కొత్త పారామెడికల్ కాలేజీలు, జిల్లాల్లో సమాఖ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలను ముఖ్యమంత్రి చర్చించారు. రాబోయే 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసుకొని, కొత్త ఆసుపత్రి నిర్మాణ డిజైన్లు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అక్కడికి చేరుకునే కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలని, ఆసుపత్రి చుట్టూరా నలు దిశలా రోడ్డు ఉండేలా డిజైన్ చేయాలని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని విభాగాలతో పాటు అకడమిక్ బ్లాక్, నర్సింగ్ ఉద్యోగులకు హాస్టళ్లు కూడా నిర్మించాలని ఆదేశించారు. కార్పొరేట్ తరహాలో వైద్య విభాగాలు, సేవలన్నీ అక్కడే అందుబాటులో ఉండాలని సూచించారు. కేవలం కాంక్రీట్ భవంతులు, బహుళ అంతస్తులు కాకుండా ఆహ్లాదకరమైన విశాలమైన ఖాళీ ప్రాంగణం ఎక్కువగా ఉండేలా డిజైన్లు ఉండాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి అనుభవజ్ఞులైన ఆర్కిటెక్ట్ లతో డిజైన్ లను తయారు చేయించాలని అన్నారు. ఇప్పుడున్న ఉస్మానియా హాస్పిటల్ భవనాలను చారిత్రక కట్టడాలుగా పరిరక్షించే బాధ్యతను చేపడుతామని ముఖ్యమంత్రి చెప్పారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా అక్కడున్న భవనాలను పర్యాటకులను ఆకట్టుకునే చారిత్రక భవనాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. గోషామహల్ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించినందుకు పోలీసు విభాగానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పేట్ల బుర్జులో ఉన్న పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్, సిటీ పోలీస్ అకాడమీ, చుట్టూ ఉన్న స్థలాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఇప్పుడు గోషా మహల్ లో ఉన్న పోలీస్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అక్కడికి తరలించేలా చూడాలని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించే ఆసుపత్రుల పనులను వేగవంతం చేయాలని, 15 నర్సింగ్ కాలేజీ భవనాలను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అందుకు వీలుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచే నర్సింగ్ కాలేజీలను ప్రారంభించాలని, తాత్కాలికంగా అద్దె భవనాల్లో వీటిని నిర్వహించే ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇప్పటికే పది జిల్లాల్లో సమాఖ్య భవనాలున్నాయని, మిగతా 22 జిల్లాల్లో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఒక్కో జిల్లాలో సమాఖ్య భవనాలకు ఒక ఎకరం స్థలం కేటాయించేందుకు అంగీకరించారు. ముందుగా స్థలాలను గుర్తించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లోని శిల్పారామం పక్కనే మహిళా శక్తి సంఘాలకు కేటాయించిన మూడు ఎకరాల స్థలాన్ని వెంటనే ఆ విభాగానికి బదిలీ చేయాలని సీఎం ఆదేశించారు. మహిళా శక్తి సంఘాలు తయారు చేసే తమ ఉత్పత్తులతో అక్కడ ఏడాది పొడవునా వివిధ స్టాళ్లు నిర్వహించేలా భారీ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రపంచ స్థాయి అతిథులు, వివిధ రంగాల ప్రముఖులు, జాతీయ స్థాయి నేతలు ఎవరు హైదరాబాద్ కు వచ్చినా తప్పకుండా సందర్శించే స్థలంగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పై స్పెషల్ డ్రైవ్

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో డెంగ్యూ , సీజనల్ ఫీవర్ ల కట్టడిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో డెంగ్యూ సీజనల్ వ్యాధుల కట్టడిపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు కట్టడికి రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) అధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు విస్తరణ కట్టడిపై ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని మంత్రి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. డెంగ్యూ కట్టడిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలలో పర్యటించి నివేదికను సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల కట్టడి పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులకు దిశ నిర్దేశం చేశారు.సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందేలా కంట్రోల్ నుండి సూచనలు అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కట్టడిపై ప్రజలకు అవగాహన ను కల్పించేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో డెంగ్యూ కట్టడిపై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# స్మాల్ అండ్ మీడియం పత్రికల సమస్యలు పరిష్కరించాలి

● ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం తీర్మానం ● నూతన కార్యవర్గం ఎన్నిక









**విజయవాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ సమాచారం, పౌర సంబంధాల శాఖలో ఎంప్యానల్ మెంట్ కలిగిన దినపత్రికల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ తీర్మానించింది. ఈ మేరకు విజయవాడలోని రెవెన్యూ భవనంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్మాల్ అండ్ మీడియం పత్రికల అభివృద్ధికి కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. ఆయా పత్రికలకు క్రమం తప్పకుండా యాడ్స్ విడుదల ఎంప్యానల్ మెంట్ లేని పత్రికలకు ఆ సదుపాయం, అక్రిడేషన్ల పెంపుదల, తదితర సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేయాలని తీర్మానించింది. ఈ సమావేశం ఏకగ్రీవంగా అసోసియేషన్ అధ్యక్షునిగా వీర్ల శ్రీరామ్ యాదవ్(విజయవాడ ),ప్రధాన కార్యదర్శిగా పి. సత్యనారాయణ(విశాఖపట్నం), ఉపాధ్యక్షులుగా డి. నాగరాజు(విజయవాడ ), వి. ప్రసాద్ కుమార్(నెల్లూరు ), ఎన్. కోటేశ్వరరావు (గుంటూరు ),వెంకట రెడ్డి (కడప ),కార్యదర్శులుగా ఎం. శ్రీనివాసరావు (గుంటూరు ),సి హెచ్. అప్పలనాయుడు (శ్రీకాకుళం),టి. మారుతి చౌదరి (బాపట్ల ),దొండా రమేష్ (విశాఖపట్నం ), కోశాధికారిగా ఏ. వి. వి. శ్రీనివాసరావు (ఏలూరు ),ఈసీ మెంబర్లు గా శర్మ, టి. ప్రవీన్ కుమార్, పైలా శ్రీనివాసరావు తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి వెంకట రాజేష్ అభినందించారు. అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లతోపాటు పలువురుని సత్కరించారు. సమాచార రంగంలో స్థానిక పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని మీడియా సామాజిక బాధ్యతతో పనిచేయడం వల్లే ప్రజా సమస్యలతో పాటు ఉద్యోగులు, ఇతర వర్గాల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

### చేయూత నివ్వండి : సమాచార డైరెక్టర్ కు అసోసియేషన్ వినతి

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా స్మాల్ అండ్ మీడియం పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను సమాచార, సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లా దృష్టికి తెచ్చారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన కార్యాలయంలో మంగళవారం అంద చేశారు .పెద్ద పేపర్లకు యాడ్స్ విడుదల చేసినప్పుడల్లా స్మాల్ అండ్ మీడియం దినపత్రికలకు యాడ్స్ విడుదల చేయాలని, తెలంగాణాలో వలె నెలకొక ఫుల్ పేజీ యాడ్ ఇవ్వాలని, ఎంప్యానల్ మెంట్ సదుపాయం కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని,ప్రకటన రేట్లు పెంచాలని కోరారు .పబ్లికేషన్స్ సెంటర్ తో పాటు ఇతర జిల్లాల్లో, స్టేట్ హెడ్ క్వార్టర్ లో కూడా అక్రిడేషన్లు కల్పించి వాటి సంఖ్యను పెంచాలని కోరారు.దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మీ తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటా...

● లేపాక్షి ఎంజేపీ హాస్టల్ సిబ్బందిపై మంత్రి ఎస్.సవిత ఫైర్ ● హాస్టల్ లో మంత్రి ఆకస్మిక తనిఖీలు ● బాత్ రూమ్ ల్లో అపరిశుభ్ర వాతారణంపై మండిపాటు ● బియ్యంలో పురుగులపైనా తీవ్ర ఆగ్రహం ● రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యంపైనా మంత్రి అసహనం ● ఏ సమస్య ఉన్నా స్వయంగా నాకు ఫోన్ చేయండి : విద్యార్థులకు మంత్రి సవిత సూచన



**హిందూపురం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా...పురుగుల అన్నం పెడతారా..? మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ పారిశుద్ధ్య సిబ్బందిని, వార్డెన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత హెచ్చరించారు. సత్యసాయి జిల్లా హిందూపురంలోని లేపాక్షి ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ మంత్రి సవిత సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ అంతా కలియ తిరిగారు. అన్ని గదులను, బాత్ రూమ్ లను మంత్రి పరిశీలించారు. బాత్ రూమ్ లకు డోర్లతో పాటు విద్యుత్ సదు-పాయం కూడా లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. బాత్ రూమ్ లు చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం ఉండడం పైనా పారిశుధ్య సిబ్బందిపై మంత్రి ఫైర్ అయ్యారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా ఉండడంపైనా మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే ఉంచుతారా... మీ పిల్లలను ఇలాగే పెంచుతున్నారా ? అంటూ పారిశుధ్య సిబ్బందిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ కు మంత్రి ఆదేశించారు. హాస్టల్ లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్ కు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలున్నప్పుడు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. బయట ఆహారాన్ని హాస్టల్ లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలని వార్డెన్ కు స్పష్టంచేశారు.

**గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయండి ...** అనంతరం మంత్రి సవిత స్టోర్ రూమ్ ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూపకపోవడంపై మండిపడ్డారు. ఇలాగేనా రికార్డులు నిర్వహించేదని వార్డెన్ పై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు ఉండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్నా... పిల్లలకు వండి పెడుతున్నారు..? అని వార్డెన్ పై ఫైర్ అయ్యారు. మంచి బియ్యం తీసుకొచ్చి, విద్యార్థులకు వండిపెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్లలో సరుకులు వివరాలు ఎప్పటికప్పుడు పొందుపర్చాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తరగతుల గదులతో పాటు విద్యార్థులు విశ్రాంతి తీసుకునే హాస్టల్ గదులను మంత్రి సవిత పరిశీలించారు. హాస్టల్ గదుల్లో విద్యుత్ సదు-పాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గాలి, వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్ ను నిలదీశారు. తక్షణమే గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు.

**భయంలేకుండా నాకు ఫిర్యాదు చేయండి ..** తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా... చదువు బాగా చెబుతున్నారా..? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా చెప్పలేకపోతే... తన ఫోన్ నెంబర్ కు కాల్ చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు అందజేసిన మంత్రి సవితమ్మ గారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**28-8-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : దశమి రా.1.20 వరకు

నక్షత్రం : మృగశిర ప.3.53 వరకు

వర్జ్యం : రా.12.34 నుండి 2.13 వరకు

దుర్ముహూర్తం : ప.11.49 నుండి 12.29 వరకు

రాహుకాలం : మ.12.04 - 1.37 వరకు

మంచి సమయం : ప.9.20 నుండి 11.20 వరకు

సూర్యోదయం : 5.50కి

సూర్యాస్తమయం : 6.18కి

## ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు 2024 ను అందుకున్న రాజన్న ఫౌండేషన్




**తిరుపతి,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** అమర రాజా కంపెనీ సౌజన్యంతో నడిచే రాజన్న ఫౌండేషన్ నైపుణ్యాభివృద్ధి విభాగంలో ప్రతిష్టాత్మకమైన సీఎస్ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు 2024 నీ అందుకున్నది. ఈ అవార్డ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి, ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ రంగంలో ఫౌండేషన్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రముఖ సిఎస్ఆర్ టైమ్స్ సంస్థ ఈ అవార్డుని గోవా రాజ్ భవన్ లో జరిగిన 11వ నేషనల్ సిఎస్ఆర్ సమ్మిట్ కార్యక్రమంలో అందించింది. నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వ్యక్తులకు సాధికారత కల్పించడంలో, మెరుగైన జీవనోపాధి అవకాశాలను పొందడంలో రాజన్న ఫౌండేషన్ యొక్క చొరవలకి గానూ ఈ అవార్డు నీ అందించి గౌరవించినది. రాజన్న ఫౌండేషన్ ద్వారా 2014 లో స్థాపించిన అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 2000 నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాలలో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా వారికి అమర్ రాజా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు తద్వారా ఆ నిరుద్యోగ యువత జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి, వారు స్వయం సమృద్ధిగా మారడానికి మరియు సమాజంలో గౌరవమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ "నైపుణ్యాభివృద్ధిలో మా ప్రయత్నాలను ధృవీకరించే ఈ అవార్డును అందుకోవడం మాకు సంతోషంగా ఉంది, మా కార్యక్రమాలు నైపుణ్యం అంతరాన్ని తగ్గించడం మరియు అందరికీ మరింత సమగ్రమైన మరియు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ అవార్డు నీ గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మరియు రాష్ట్ర పార్లమెంటు సభ్యుడు సదానంద్ చేతులమీదుగా రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీష్ రాళ్ళపల్లి అందుకున్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం..




**రాజాం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సాయి ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నుండి మట్టి వినాయక ప్రతిమలు అవగాహన ర్యాలీని మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సై వై రవి కిరణ్ ర్యాలీ ప్రాంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. స్వప్న హైందవి మాట్లాడుతూ సంప్రదాయాలను ఆచారాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి అనర్థాలు తెస్తుంది అని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన అనేక రోగాల బారిన పడవలిసి వస్తుందని ప్రతీ చిన్న వస్తువు కొనుగోలు చేసినప్పుడు కూడా పాలిథిన్ కవర్లు అడిగి తీసుకోవడం వలన అనారోగ్యం కోనుకున్నవాళ్ళం అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బివి అచ్యుత్ కుమార్, కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత్స్ పెంకి చైతన్య, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, మక్క అప్పలనాయుడు, గట్టి పాపారావు, వికాస తరంగణి ప్రతినిధి బుస్కి మాస్టర్, వాకచర్ల పైడిరాజు, అబ్బులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్ యస్ యస్ పి ఓ యామన భాస్కర్ రావు, సీమకుర్తి ప్రసాద్, సన్ స్కూల్, విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాల పేరు వింటేనే ఉలిక్కి పడేలా చర్యలు..

- గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పై గట్టి నిఘా పెట్టండి..
- మాదక ద్రవ్యాల రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపండి...
- అధికారుల సమష్టి కృషితో మాదక ద్రవ్యాలను నియంత్రించండి..
- జిల్లా కలెక్టర్ జి. సృజన.





**విజయవాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల వినియోగం పై గట్టి నిఘా పెట్టాలని, గంజాయి మత్తు పదార్థాల రవాణా, అమ్మకాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపి మాదక ద్రవ్యాల పేరు వింటేనే ఉలిక్కి పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. సృజన సంబందిత అధికారులు స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో బాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలపై మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జి. సృజన జిల్లా స్థాయి సమావేశం నిర్వహి ంచారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియో గాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు 100 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేసేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను సేవించే ప్రదేశాలపై ఆకస్మిక దాడులు, మాదకద్రవ్యాలను సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వినియోగం వలన ఎదురయ్యే దుష్ఫలితాలు గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలలో యాంటి నార్కోటిక్ క్లబ్‌లు ఏర్పాటు చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డి%-%ఎడిక్షన్ సెంటర్ పనితీరును మరింత మెరుగు పరిచి సైకాలజిస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేసేందుకు వెనకాడవదన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో గంజాయి సాగు చేయకుండా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మండల స్థాయిలో బృందాలుగా ఏర్పడి గ్రామాలలోని పాఠశాలు కళాశాలల పరిసరాలలో బడ్డీ కొట్లు, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి గంజాయి, మాదక ద్రవ్యాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. ప్రతీ ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు కంకణబద్దులు కావాలని కలెక్టర్ తెలిపారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మత్తు పదార్థలను సేవించే 136 హట్‌స్పాట్‌లను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో సరైన విద్యుత్ సౌకర్యం లేక చీకటి ప్రదేశంగా ఉండడం కారణంగా అసాంఘీక కార్యకలాపాలు సాగించేందుకు అనువుగా ఉన్నాయన్నారు. అటువంటి ప్రదేశాలలో ముళ్ళపొందలు, గుబురు మొక్కలు, చెట్లను తొలగించి విద్యుత్ సౌకర్యం మెరుగు పరచడంతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమీషనరేట్ పరిధిలో 1900 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా వీటిలో 1300 కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. సిసి కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేసేందుకు అవసరమైన విద్యుత్, ఇంటర్ నెట్ కనెక్షన్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలు కళాశాలతో పాటు సినిమా దియేటర్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కళాజాతాల ద్వారా గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, కె.యం మహేశ్వరావు, కె. చక్రవర్తి, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. శ్రీనివాసరావు, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డిఓలు బి.హెచ్ భవానిశంకర్, కె. మాధవి, ఎ. రవీంద్రరావు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె. మహేష్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి. వి. కామరాజు, డిఇఓ యు వి. సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, జిల్లా క్షయ నివారణ అధికారి డా. జె. ఉషరాణి, ఎక్సైజ్ డిపిఇఓ బి. శ్రీనాదుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె. నాగమణెమ్మ, ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, డి%-%ఎడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎస్ఎల్‌రాజు, ఆరవ రమేష్, డా. శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఉద్యమ నేత కామ్రేడ్ నడింపల్లి రామకృష్ణంరాజు మృతి ఘన నివాళి




**అమలాపురం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** యుటిఎఫ్ సీనియర్ నాయకులు నడింపల్లి కామ్రేడ్ నడింపల్లి రామకృష్ణంరాజు ఈరోజు అమలాపురం కలెక్టరేట్ ఎదురుగా అన్నపూర్ణా రెసిడెన్సీలో తన కుమారుడు పద్మానాబరాజు నివాసంలో మంగళవారం మరణించారు. ఈ సందర్భంగా గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) యుటిఎఫ్ ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఐవి మాట్లాడుతూ 87 ఏళ్ల రామకృష్ణంరాజు సఖినేటిపల్లి మండలం యుటిఎఫ్ సమితి అధ్యక్షులుగా రాష్ట్ర కౌన్సిలర్ గా సుదీర్ఘకాలం యూటీఎఫ్ కి ఉపాధ్యాయ ఉద్యమానికి అనేక సేవలందించారని దీర్ఘకాలం యుటిఎఫ్ కి ఆర్థికంగా వనరులు సమకూర్చడంలో ఆయన కీలకపాత్ర వహించారని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం తన మిగిలిన జీవితాన్ని అందరిలా గపకుండా రైతులు వ్యవసాయ కార్మికులు బలహీనవర్గాల సమస్యల పైన తన సుదీర్ఘకాలం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి అనేక సేవలందించారని ఎమ్మెల్సీ కొనియాడారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంటీవీ సుబ్బారావు పెంకే వెంకటేశ్వరావు మాట్లాడుతూ రామకృష్ణంరాజు లేని లోటు ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని ఆయన పనిచేస్తున్న కాలంలో అనేక సేవలు అందించారని ఈ సందర్భంగా వారు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణంరాజు రిటైర్మెంట్ అనంతరం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. రామకృష్ణంరాజు ఆశయాలను కొనసాగిస్తామని వారు ఆశించిన సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాడుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ సీనియర్ నాయకులు ఆర్.వీరస్వామి, డి.శ్రీరామూర్తి, బిఎన్ వెంకటేశ్వర్లు, ఉప్పలగుప్తం మండలం కమిటీ నాయకులు గుత్తుల సుబ్రహ్మణ్యం ,ఏ.సురేష్, కుమార్ ఏవీ సూర్యం, జ్ఞాన సురేష్, మధుసూధన్ రావు, సత్తార్ ,ప్రజా సంఘాల నాయకులు పోలమూరి శ్రీను, తాడి శ్రీరాంమూర్తి తదితరులు నివాళులర్పించారు.

## మల్లేశ్వరం లో నానో మిషన్ ప్రారంభించిన చైర్మన్ చలసాని



**పెడన,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని బంటుమిల్లి మండలం మల్లేశ్వరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నందు 87 వేలు విలువ గల నానో మిషన్ ప్రారంభోత్సవం 2023-24 సంవత్సర సొసైటీ బోనస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది . ఈ బోనస్ పంపిణీ కార్యక్రమానికి కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై బోనస్ రూ. 66,750 మొత్తమును 239 మంది పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గారు మాట్లాడుతూ యూనియన్ పాడి రైతులకు అందించే ధర వ్యత్యాసం కళ్యాణమస్తు,క్షీరభంధు ప్రతిభా ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి మరియు పాడి పశువులకు అందించే పశు భీమా డీ వార్మింగ్ ,పశు దాణా కాల్షియం మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలియజేశారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్ లో ఎక్కువ పాలచార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షురాలు పెపేటి వీరమ్మ ఎంపీటీసీ సభ్యులు పెపేటి వీరబాబు సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్ సెమన్ వర్కర్స్ మల్లికార్జున్ అనేష్ వేతన కార్యదర్శి చింతయ్య, టెస్టర్ గణేష్ సంఘ పాలక వర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు

## గ్రేడ్- 1వీఆర్వోలను సీనియర్ సహాయకులుగా కొనసాగించాలి



**కాకినాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** గ్రేడ్ వన్ వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతిలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ప్రస్తుతం కాకినాడ జిల్లాలో 47 మంది గాను 17 మందిని వివిధ కారణాల రీత్యా సంబధిత శాఖ పరీక్షలు రాయలేకపోయారని రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ను కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా రవీంద్ర రాజు మాట్లాడుతూ సుమారు నాలుగేళ్ల క్రితం గ్రేడ్ వన్ వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించాలని చెప్పారు. ఈ పదోన్నతుల్లో కొన్ని నిబంధనలతో రాష్ట్రంలో 650 మంది గాను దాదాపు 450 మంది శాఖ ఇతర పరీక్షలలో ఉత్తీర్ణత అయినట్లు చెప్పారు. వీరిలో కొంతమందికు పరీక్షలు గత ప్రభుత్వం సకాలంలో నిర్వహించకపోవడం అలాగే ఏపీపీఎస్సీ వారు ఇచ్చిన సిపిటి పరీక్షల వెలువరించిన ప్రకటనలో గ్రేడ్ వన్ వీఆర్వోలకు మాత్రమే ఇచ్చారన్నారు. సీనియర్ సహాయకులుగా 14 పొందిన వారికి ఎంపిక ఇవ్వనందున కొంతమంది దరఖాస్తు చేసేందుకు అవకాశం లేకపోవడం సర్వే ఎగ్జామ్స్ నిర్వహించకపోవడం వల్ల సిపిటి టెస్ట్ పాస్ కాని వారికి, 45 సంవత్సరాలు దాటిన వారికి టెస్టులు మినహాయింపు ఇచ్చే జీవో స్పష్టంగా ఉందని వారు చెప్పారు. పదోన్నతులు పొందిన వారికి ఆప్షన్ ఇవ్వకపోవడం వల్ల కొంతమంది దరఖాస్తు చేసేందుకు ఆకాశం లేకపోవడంతో సర్వే ఫలితాలు, పరీక్షలు నిర్వహించినందున, సిపిడి టెస్ట్ పాస్ కాని వారికి మిగతా టెస్టు పాస్ కాని వారికి, 45 ఏళ్లు దాటిన వారికి మాత్రమే ప్రమోషన్ తీసుకునేందుకు వీరందరిని సీనియర్ సహాయకులుగా ఎటువంటి అడ్డంకులు లేవని తెలియజేస్తూ ప్రభుత్వం మరో జీవోని విడుదల చేసిందన్నారు. అందువల్ల వారిని సీనియర్ సహాయకులు యధావిధిగా కొనసాగించే ఆదేశాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు రవీంద్ర రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఏఎస్వి తమ్మారావు, ఎం కిషోర్, పీవీ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత

- ఉప్పల కలవగుంటలో వెల్లడించిన ఎంపీ బాలసౌరి



**పెడన,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** తన పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఎంపీ బాలసౌరి అన్నారు. కృష్ణాజిల్లా పెడన మండలం ఉప్పల కలవగుంట గ్రామంలో రక్షిత మంచినీటి పథకం తీరు తెందులను ఆయన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ శాసనసభ్యుడు బూరగడ్డ వేదవ్యాసులతో కలసి పరిశీలించారు. ఈ పథకం కు సంబంధించిన చెరువు గట్లను పటిష్టం చేయడంతో పాటు మరింత లోతు తవ్వించవలసిన అవసరం ఉందన్న విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించారు. స్కీం అభివృద్ధి కోసం సుమారు ఐదు కోట్ల రూపాయలతో కొత్త ప్రతిపాదనలు తయారు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆయన ఆదేశించారు. నందమూరు ప్రాంత ప్రజలకు కూడా తాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని వేదవ్యాసు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడిసేవ రామారావు ఆధ్వర్యంలో బాలసౌరి కృష్ణ ప్రసాద్ వేదవ్యాస్ లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ ఇతర నాయకులు గాజుల వేణు పరసా రాంబాబు కాగిత వాసు చెన్నూరు శేఖర్ గంధం గోపాల కృష్ణ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్యామలయ్యకు భార్యా వియోగం



**పెడన,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** పెడన పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్యకు భార్య వియోగం అయింది. ఆయన భార్య వెంకట నాగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మంగళవారం నాడు ఆమె తుది విడిచారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పద్మజ దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ పలువురు కౌన్సిలర్లు టిడిపి నాయకులు శలపాటి వీరప్రసాద్ శీరం ప్రసాద్ కునపరెడ్డి వీరబాబు వాహబ్ ఖాన్ యర్రా రాజా ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమెకు కుమారుడు కుమార్తె వున్నారు. సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు.

## కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల పై ఎస్సై అవగాహన సదస్సు



**కృత్తివెన్ను,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మండలంలో గల స్థానిక నవ జ్యోతి అన్ ఎయిడెడ్ కళాశాల నందు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో పెడన సిఐ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో ఈరోజు కళాశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి వంటి మాదకద్రవ్యాల గురించి ఈవ్ టీజింగ్ గురించి చట్ట విరుద్ధమైన కార్య కళాపాల గురించి ఎస్ఐ పైడి బాబు అవగాహన కల్పించారు. ఉత్తమ పౌరసత్వ గుణాలను ప్రతి ఒక్క విద్యార్థి కలిగి ఉండాలని దేశం పట్ల బాధ్యతమైన పౌరులుగా తయారు కావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వారు కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ మరియు అధ్యాపకృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# బెల్ట్ షాపుపై మెరుపు దాడి




**కృత్తివెన్ను,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** పోలీసు శాఖ వారు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికీ మండలంలో మద్యం ఏరులై పారుతుంది. అది నాటు సారా రూపంలో కావచ్చు లేదా బెల్ట్ షాపులు ద్వారా కావచ్చు. మొన్నటికి మొన్న నిడమర్రు పంచాయతీ పోడు గ్రామంలో నాటు సారా పట్టివేత . నిన్నటికి నిన్న వాలంక గ్రామంలో బెల్ట్ షాపుపై మెరుపు దాడి. ఈరోజు నీళ్ల పూడి గ్రామంలో బెల్ట్ షాప్ నడుపుతున్న సాన వీర రాఘవయ్యను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అతని వద్ద నుంచి 100 మద్యం 180 ఎంఎల్ సీసాలను పోలీసు వారు పట్టుకోవడం జరిగింది. మద్యం సీసాల విలువ 14,440రూపాయలు విలువ చేస్తుందని అంచనా! కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశ్ మేరకు మచిలీపట్నం డిఎస్పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో పెడన సీఐ కె నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో బెల్ట్ షాపు పై మెరుపు దాడి చేసి అతని వద్ద నుంచి సేకరించిన అక్రమ మద్యం సీసాలను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి అతనిని రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్సై పైడి బాబు తెలిపారు.

# దటీజ్ సెలపాటి అనక తప్పదు

- పంచాయతీ అభివృద్ధికి 2.25 కోట్లు



**పెడన,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** పెడన మండలం కొంకేపూడి పంచాయతీ కి అభివృద్ధి విషయంలో మహర్దశ పట్టనుంది. అభివృద్ధి కోసం రెండు కోట్ల 25 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించే విధంగా సెలపాటి చక్రం తిప్పారు. ఈ విషయం తెలుసుకున్న మిగతా వారికి కంటిచూపు నోటి మాట లేదు. ఈ నిధుల కేటాయింపులో శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాదును తన గ్రామాభివృద్ధికి అనుకూలంగా శలపాటి కన్విన్స్ చేయించగలిగారు. దీంతో శాసనసభ్యుని వద్ద తనకున్న పట్టును ఆయన మరోసారి నిరూపించుకున్నారు. గ్రామంలో ని దివంగత కాగిత వెంకటరావు కాలనీలో అంతర్గత డ్రైన్లు సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు మరికొన్ని అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. కోటి 55 లక్షల రూపాయలతో కొంకేపూడి గ్రామంలో డ్రైన్స్ సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లుగా మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ తెలిపారు. ఈదు మూడి గ్రామంలో పది లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం చేయనున్నారు. కొంకేపూడి ఈదు మూడి గ్రామాలలోని స్మశానాలలో రెండు షెడ్స్ నిర్మాణం కూడా జరగనున్నట్లుగా తెలిపారు. అలాగే కట్లపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. నిధులు కేటాయింపుకు సహకరించిన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు శలపాటి వీరప్రసాద్ కు వైసీపీ సర్పంచ్ భైరవలింగం కూడా కృతజ్ఞతలు తెలిపడం ఇక్కడ విశేషం.

## ఎం.బీ.బీ.ఎస్ కోర్సు లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం



**తిరుపతి,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** నీట్ ఎంబీబీఎస్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన, వైద్య విద్యార్థులకు అడ్మిషన్లు మంగళవారం ఎస్ వి వైద్య కళాశాలలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన ఆల్ ఇండియా కోట క్రింద ఉత్తమ ఫలితాలు సాధించి, ఎస్ వి వైద్య కళాశాలలో చదువుకోవాలన్న ఒక కృత నిశ్చయముతో, ఆల్ ఇండియా ర్యాంకు సాధించి 5 మంది వైద్య విద్యార్థులు మొదటిరోజు ఎంబిబిఎస్ లో చేరడం జరిగినది. భారతదేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్నారు, వారు వాళ్ళ తల్లిదండ్రులు ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆధ్యా సింగల్ న్యూఢిల్లీ,ప్రియాంషు, హర్యానా మార్షల్ మంద్రో, న్యూఢిల్లీ , మానస్ గాన్లేవార్, నాందేడ్ మహారాష్ట్ర, లివింగ్ జాయ్, కేరళ రాష్ట్రం నుండి మొదటి రోజు అడ్మిషన్లు తీసుకుని, వైద్య విద్యను బాగా అభ్యసించి , ఎస్వీ వైద్య కళాశాలను ప్రపంచ పటంలో చూసుకోవాలని తిరుపతి పట్టణంలోని ఎస్ వి వైద్య కళాశాలలో మా వైద్య వృత్తి ప్రయాణాన్ని సాగిస్తాము, పీజీ కూడా ఇక్కడే చదువుకుంటామని , ఆల్ ఇండియా కోట వైద్య విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్ మూర్తి, అరుణ్ బాబు, ఎస్వీ వైద్య కళాశాల పి.ఆర్.ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# మహా యజ్ఞంగా బిజెపి సభ్యత కార్యక్రమం

■ బిజెపి నేత రవికుమార్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (వార్తాప్రభ):** మసీదు బండా కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై కోర్ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని తెలుపుతూ డివిజన్ల వారీగా ఇంచార్జ్, కోఆర్డినేటర్లను నియమించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సభ్యులకు సూచించారు. నమోదు కార్యక్రమంలో తీసుకోవాల్సిన నియమ,నిబంధనలను మరియు ముఖ్య నాయకులు చేపట్టవలసిన బాధ్యతలను గుర్తు చేస్తూ పని విభజన చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కోర్ కమిటీ ద్వారా సభ్యులకు తెలపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు,సీనియర్ నాయకులు అశోక్ కురుమ,కన్వీనర్ రాఘవేంద్రరావు,నరేందర్ రెడ్డి,మణి భూషణ్,మహిపాల్ రెడ్డి,విజిత్ వర్మ,హనుమంతు నాయక్,వరలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

# అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు.

-శాసనసభ్యులు ఆరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (వార్తాప్రభ):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినంను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కావూరి హిల్స్ కాలనీ లో గల శ్రీ శ్రీ మల్లికార్జున దేవాలయంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి జన్మదినం వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కోసం ఈ భుమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నా అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నాయి నేనీ చంద్రకాంత్ రావు,కిట్టు యాదవ్,గంగారాం యాదవ్ , మరియు ఐలేష్ యాదవ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 27 (వార్తాప్రభ):** విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేట్ జనతా నగర్ హనుమాన్ ఆలయం వద్ద వి.హెచ్.పి జిల్లా ప్రతినిధులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.ఎచ్.పి నాయకులు వారిని ఘనంగా స్వాగతించి సన్మానించారు.

## వార్షికోత్సవానికి వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 27 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో గల వెంకటేశ్వర నగర్ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 23వ వార్షికోత్సవానికి రావలసిందిగా ఆహ్వానిస్తూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు సాగర్ ఆలయ కమిటీ చైర్మన్ అజ్జకొల్లు రాజు సాగర్ కోశాధికారి ఏ రవి సాగర్ వైస్ చైర్మన్ పి. దామోదరయ్య సాగర్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శేఖర్ సాగర్, ముసపేట సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఏం.సాగర్ సి. సాయిల్ సాగర్ డి కె,శేఖర్ సాగర్సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మాఫీలో మరో నాటకం

■ రుణమాఫీలో ప్రభుత్వం డైవర్షన్ డ్రామా ■ హైడ్రాతో ప్రజలను ఏ మార్చులేక డ్రామ

■ జిల్లా అధ్యక్షులు గుగులొత్ భద్రూ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రుణమాఫీకి సర్వే చేయాల్సిన అవసరం ఉందా రైతులు స్వీయ ధ్రువీకరణ ఎందుకు ఇవ్వాలి అని దరఖాస్తు- ఎందుకు చేయాలి అని సేవాలాల్ రైతు సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులొత్ భద్రూ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం కొందరికి రుణమాఫీ చేసింది. వారు ఏ దరఖాస్తు చేశారని సర్వే లేకుండానే వాళ్లకు రుణ మాఫీ చేసినప్పుడు మాఫీ కానీ రైతులకు దరఖాస్తు తీసుకోవాల్సిన అవసరం ఏమిటని రుణమాఫీ అయిన రైతుల మాదిరిగానే మిగిలిన రైతులకు కూడా రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఓ రైతుకు బ్యాంకు రుణం ఇచ్చిందంటే అతడికి సంబంధించిన పూర్తి వివరాలు బ్యాంకు వద్ద ఉంటాయి అని డేటా ఆధారంగానే ప్రభుత్వం రుణమాఫీ చేసిందని రుణమాఫీ కాని రైతుల నుంచి వివరాల సేకరించాల్సిన అవసరం ఏముందని అం బ్యాంకుల వద్ద లేవా వివరాలు లేకుండానే బ్యాంకులు రైతుకు రుణాలిచ్చాయా? లేదంటే ప్రభుత్వం రుణమాఫీని సాగదీసేందుకు, ఇవ్వకుండా తప్పించుకునేందుకు ఈ డ్రామాను తెరపైకి తీసు కొచ్చిందా అని అన్నారు రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే ఆపై రుణం చెల్లించాలని ప్రభుత్వం చెబుతున్నది. అసలు రుణ మాఫీకి కండిషన్ ఎందుకు? ప్రభుత్వం చేస్తానన్న రుణమాఫీ చేయాలి. అంతేకానీ రైతులను రుణం చెల్లించాలని చెప్పే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిది? ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తే పైన ఉన్న రుణం రైతుకు పంట సొమ్ములు చేతికి వచ్చినప్పుడు చెల్లించుకుంటారని ఈ కండిషన్ రుణమాఫీ ఎగ్గొట్టొందుకేనా అని ఎద్దేవ చేశారు

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ పట్ల బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ హర్షం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (వార్తాప్రభ):** భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. బీజేపీ కుట్రలు చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఆధీనంలో పెట్టుకున్నాయని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను ఈడీ,సీబీఐలతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని,అత్యున్నత న్యాయ స్థానం దాన్ని మరోసారి నిరూపించిందని వెల్లడించారు. మంగళవారం సుప్రీం విచారణ అనంతరం ఢిల్లి లో మాట్లాడుతూ..బెయిల్ లభించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత అన్ని కేసుల నుంచి బయటకు వస్తారన్నారు. ఎమ్మెల్సీ కవిత మోడీని ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. అనారోగ్యం కారణంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా తట్టుకొని నిలబడ్డారన్నారు. లిక్కర్ స్కామ్ అని అన్యాయంగా ఇరికించే ప్రయత్నాలను చేశారన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. కర్నాటక స్కాంలో ఉన్న తెలంగాణ కాంగ్రెస్ నేతల పై ఎందుకు బీజేపీ నేతలు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వారిని ఎవరు కాపాడుతున్నారో ప్రజలందరికి తెలుసన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు దమ్ము ఉంటే కాంగ్రెస్ నేతల స్కాంలపై సీబీఐ,ఈడీ విచారణను కోరాలని సవాల్ విసిరారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు







**కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 (వార్తాప్రభ) :** శ్రావణ బహుళ అష్టమి పురస్కరించుకొని సోమవారం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలని వాసుదేవ ఆశ్రమంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని శ్రీ మురళీకృష్ణుని విగ్రహానికి అందంగా పూలతో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం తో వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్ఎ దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ఎఎ మంత్రం సహస్ర పారాయణం చేస్తూ 1000 కొబ్బరికాయలు కొట్టి స్వామికి సమర్పించారు. అనంతరం బాలబాలికలు కృష్ణుడు, గోపిక వేషాధారణ వేసుకుని ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. పిల్లలచేత వేయించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ కృష్ణ భగవానుడు మనకోసం చెప్పిన అద్భుతమైన మార్గదర్శి భగవద్గీత అని, పిల్లా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలనే ఉద్దేశ్యంతో భగవద్గీత పుస్తకాలను అందజేయడం జరిగిందని అన్నారు. వాసుదేవ ఆశ్రమం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం గీత శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురజాడ రంగారావు, హన్మంతరాయ శర్మ, మాలతి శ్రీనివాస్, రేఖా జ్యోతి, లక్ష్మీ కుమారి, కమల, పద్మ, రాధిక, శ్రీదేవి, నిర్మల, సునిత, హరికృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయ 7వ వార్షికోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి సంజీవయ్య నగర్ లో శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు విజయ్ గుప్తా, వీరేందర్ గుప్తా, కృష్ణ గుప్తా, రవీంద్రనాథ్ రెడ్డి, కోట స్వామి, సంతోష్, మురళి, మల్లేష్, రాజు, సంతోష్,నాగేష్, శ్రీకాంత్, వాసు, దుర్గాపతి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి :ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 26 లక్షల వ్యయంతో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన లక్ష్యమన్నారు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు ఇందుకోసం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు బైరు అనిల్, మల్లేష్ యాదవ్, నర్సింగ్, శ్రీరాములు యాదవ్, మర్రి శీను, శంకర్, సతీష్, సూర్య ప్రకాష్, కావలి శ్రీనివాస్, కృష్ణ యాదవ్, భాను, బాచి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**మల్కాజిగిరి :ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రావణ మాస చివరి మంగళవారం సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వారి సతీమణి మర్రి మమతా రెడ్డి మల్కాజిగిరి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తున్న ప్రతి ఒక్కరికీ అమ్మవారి , అశీసులుంటాయని, శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయ నిర్వాహకులు చాలా గొప్పగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని, నిర్వాహకులు కోరిన ప్రకారం తాను కూడా తనవంతు భాధ్యతగా అమ్మవారి ఆలయ తలుపుల ఏర్పాటుకు ఒక్క కిలో వెండిని బహుకరిస్తానని అన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఎమ్మెల్యే గారు అరుంధతీ హాస్పిటల్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని ఎమ్మెల్యే ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, నిరుగొండ మంజుల గౌడ్ తదితరులున్నారు

## వెంకన్న సన్నిధిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**మల్కాజిగిరి :ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రాతః కాల ఆరాధన , అభిషేకం, స్వామివారికి విశేష అలంకరణ , తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయని కార్యనిర్వహణాధికారి ఎ. బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, వేణుగోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, భక్తులు జోగేష్ కుమార్, నాగరాజు, సత్యం, గణేష్(కన్న), రవీందర్, శ్రీనివాస చారి, దేవి, మాధవి, రేఖ, భాను, సూర్యకుమారి, అరుణ, రోషిణి, శ్రీదేవి, లలిత ,ప్రభాకర శర్మ, సునీత,వరద రాజ తదితర భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురై ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి నరేందర్ గౌడ్ 40 వేల ఆర్థిక సహాయం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (వార్తాప్రభ):** రోడ్డుప్రమాదానికి గురైన వ్యక్తికి సుహృత్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందించి మానవతను చాటుకున్నారు. హఫీజ్ పేట్ డివిజన్ సాయినగర్ నివాసి సాయిలు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అతని రెండు కాళ్లు,నడుము విరిగి మృత్యువుతో పోరాడి దాదాపు రెండు నెలలపాటు మమత హాస్పిటల్లో నాలుగైదు శాస్త్ర చికిత్సలు చేయించుకున్నాడు. తన కుటుంబానికి జీవనాధారమైన తాను మంచానికి పరిమితం కావడంతో సాయిలు కుటుంబం జీవనోపాధి లేక ఆర్థికంగా చితికిపోయింది. ఈ విషయం సాయిలు మిత్రుల ద్వారా తెలుసుకున్న సుహృత్ ట్రస్ట్ అధ్యక్షులు కనకమామిడి నరేందర్ గౌడ్ వారి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులకు చలించి రూ. 40 వేల ఆర్థిక సహాయం అందించారు.



# ఎడిటోరియల్

## హైడ్రాపై తలో మాట.. తెలంగాణ బీజేపీలో మహా గందరగోళం

తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది..? రాష్ట్ర పార్టీ అధ్యక్షుడే కేంద్రంలో కీలక మంత్రిగా ఉండగా.. మాజీ అధ్యక్షుడు సహాయ మంత్రిగా ఉండగా.. ఎన్నడూ లేనంతగా తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీల బలంతో ఉండగా.. కమలం రేకులు తలో దిక్కు చూస్తున్నాయి. అసలు అసెంబ్లీకే హాజరు కాని మాజీ శాసన సభా పక్ష నేత.. అసెంబ్లీ వద్ద శాసన సభా పక్ష నేత ప్రెస్ మీట్ జరుగుతుండగా.. రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకుల మరో ప్రెస్ కాన్ఫరెన్స్.. ఇలా అనేక లోపాలు.. చెప్పుకొంటూ పోతే ఇప్పటి హైడ్రా ఇంకాస్త పెద్ద ఉదాహరణ. రాజకీయాల్లో పార్టీలకు ఒక స్టాండ్ ఉండడం కీలకం. ఏదైనా ఒక అంశంపై ఒకే తరహా వాదన వినిపించేందుకు ఇది దోహదపడుతుంది. అయితే, తెలంగాణ బీజేపీలో ఇదే లోపించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రాపై బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తలో విధంగా మాట్లాడుతున్నారు. వాస్తవానికి అధికారంలోకి కచ్చితంగా వస్తామనే పార్టీకి ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వం తీసుకునే చర్యల పట్ల నిర్దిష్టమైన విధానం ఉండాలి. ఇక్కడే తెలంగాణ బీజేపీ గందరగోళంలో పడిపోయిందా? అనిపిస్తోంది. గత ఆదివారం మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హైడ్రా కూల్చివేతలపై స్పందించారు. పేదల జోలికి వెళ్తే సహించేది లేదని.. పెద్దల భవనాలను కూల్చివేస్తే సరేనని పేర్కొన్నారు. అసలు ఆక్రమణల లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. వామపక్ష, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల నుంచి వచ్చిన ఈటల తన స్పందనను అదే ధోరణిలో వెల్లడించారు. 'కూల్చివేతలతో సామాన్యులను భయపెడుతున్నారా?.. నీ అయ్యా జాగీరా?' అంటూ నిలదీశారు. "పార్టీల జెండాలు చూడొద్దు.. అక్రమ నిర్మాణం అని తేలితే కూల్చేయండి. పెద్దలను వదిలి పేదల జోలికెళ్తే మాత్రం సహించేది లేదు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం.. చెరువులు, కుంటలను ఆక్రమించినవారు ఎంతటివారైనా వదిలొద్దు. ఎవరైనా అడ్డొస్తే బుల్డోజర్లను ఎక్కించేసేయండి" అని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్ సాగర్ ఎఫ్ టీఎల్ పరిధిలోని అజీజ్‌నగర్ లో వీఐపీలు, రాజకీయ ప్రముఖులు నిర్మించుకున్న కట్టడాలను కూల్చాలని డిమాండ్ చేశారు. హైడ్రా విధుల్లో రాజకీయ నేతలెవరూ జోక్యం చేసుకోవద్దని.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ భవనాలను సైతం కూల్చివేయాల్సిందేనని వ్యాఖ్యానించారు. హైడ్రాపై బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ది మరో మాటగా ఉంది. ఆయన ఏకంగా పాతబస్తీపైనే ఫోకస్ పెట్టారు. %-%ఒవైసీ ఆక్రమణలను కూల్చివేసే దమ్ముందా?' అని నిలదీశారు. సల్కం చెరువులో అసదుద్దీన్ ఒవైసీ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. వాటికి డెడ్ లైన్ ఎప్పుడని ప్రశ్నించారు. పాత బస్తీ ఆక్రమణల సంగతి ఏమిటని వ్యాఖ్యానించారు. కొంతమందినే లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. 'యంత్రాలు లేవంటే చెప్పండి.. మేం పంపిస్తాం' అని అన్నారు. హైదరాబాద్ శివారు గండిపేట చెరువు ఎఫ్టీఎల్ భూముల్లో మంథని నుంచి పోటీచేసిన బీజేపీ నేత పేరు కూడా రావడం గమనార్హం. ఈయనకు చెందిన నిర్మాణాలను కూడా గత వారం హైడ్రా కూల్చివేసింది. మరోవైపు దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకులు ఎవరూ స్పందించడకపోవడం గమనార్హం. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ల పూర్తి స్థాయి స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

## సంబరాలు చేయండ్రి: బీఆర్ఎస్ పిలుపు

**హైదరాబాద్ ఆగష్టు 27 (వార్తాప్రభ)**బీఆర్ ఎస్ కీలక నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు తాజాగా సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సుదీర్ఘకాలంగా(5 నెలలు పైబడి -164 రోజులు) కవిత తీహార్ జైల్లో ఉన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఆమె ఈ రోజురాత్రి లేదా.. రేపు ఉదయం జైలు నుంచి బయటకు రానున్నారు. దీనికి సంబంధించి కొన్ని లాంఛనాలు పూర్తి కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ పార్టీలో నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ నాయకురాలు బయటకు రావడం ఆనందంగా ఉందని చెబుతున్నారు. ఇదే విషయంపై బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఇది సంబరాల సమయం అని పేర్కొన్నారు. జిల్లాల్లోని పార్టీ కార్యాలయాల్లో నాయకులు మిఠాయిలు పంచుకున్నారు. టపాసులు కాలుస్తున్నారు. హైదరాబాద్‌లోని బీఆర్ ఎస్ భవన్‌లోనూ నాయకుల సందడి పెరిగింది. కవితకుబెయిల్ వచ్చిన నేప థ్యంలో కేసీఆర్ మీడియా సమావేశానికి రెడీ అయ్యారు. మంగళవారం సాయంత్రం ఆయన బీఆర్ ఎస్ భవన్‌లోనే మీడియాతో మాట్లాడనున్నారని తెలిసింది. ఇక, కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను పురస్కరించుకుని మాజీ మంత్రులు, బీఆర్ ఎస్ కీలక నాయ కులు హరీష్‌రావు, కేటీఆర్ సహా..పలువురు ఎంపీలు(రాజ్యసభ), మాజీ ఎంపీలు కూడా సుప్రీంకోర్టుకు హాజరయ్యారు. బెయిల్ వచ్చిన విషయం తెలిసిన వెంటనే వారు హర్షం వ్యక్తం చేస్తూ.. బయటకు వచ్చా రు. రాష్ట్ర పార్టీ నాయకులతోనూ వారు మాట్లాడారు. జిల్లాల్లో సంబరాలు చేసుకోవాలని క్షేత్రస్థాయి నాయకులకు పిలుపునిచ్చారు.

## మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి -కొదమల ప్రభుదాస్

**జగ్గయ్యపేట ఆగస్టు 27 (వార్తప్రభ)**కోల్ కతా లో పీజీ వైద్య విద్యార్థిపై



అత్యాచారం, హత్య ఘటనలో మానవ మృగాలను జాప్యం లేకుండా వెంటనే కఠినంగా శిక్షించాలని, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మరియు జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ కొదమల ప్రభుదాస్ డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనను నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ నందు ప్రభుత్వానికి వినతి పత్రంను తాసిల్దార్ నాగరాజుకు అందజేశారు. కోల్ కతా లో మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్ వైద్య విద్యార్థి పై జరిగిన ఇటువంటి ఘటనకు న్యాయస్థానాల్లో స్పెషల్ బెంచ్ ఓపెన్ చేసి తక్షణమే తీర్పు ఇచ్చే విధంగా న్యాయస్థానాల కమిటీలు ఏర్పడాలని కోరుచూ , బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటువంటి సంఘటన పునరావిత్వం కాకుండా ప్రభుత్వాలు పని చేయాలని , కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు కె వి రత్నం , కన్వీనర్ షేక్ జుబేర్, మహిళా అధ్యక్షురాలు అమృత మరియు పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి ఆగస్టు 27 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణానికి బైపాస్ లేక ట్రాఫిక్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బైపాస్ రోడ్డుకు అనుమతులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా అధికారులను ఆదేశించారు. మంగళవారం బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. ట్రాఫిక్ తో సతమతమవుతున్న కనిగిరి పట్టణంలో ఇటీవల అక్రమ కట్టడాలను తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేసిన ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే ఇక ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని కనిగిరి ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ తదితర నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో బిజెపిలో చేరిన వైసిపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ

- త్వరలో బీజేపీ లో చేరనున్న వైసీపీ కీలక మహిళా నాయకురాలు
- కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ మంత్రి వెంట రాని మహిళా నాయకురాలు

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి కి మరోసారి షాక్ తగిలింది. 39 వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ మంగళవారం బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) సమక్షంలో గాయత్రి నగర్ లోని పురందేశ్వరి నివాసంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే పశ్చిమ లోని వైసిపి కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, హర్షద్, మైలవరపు మాధురి లావణ్య, టిడిపి ఎంపీ కేశినేని చిన్ని సమక్షంలో టిడిపి లొ చేరారు. తాజాగా గుడివాడ నరేంద్ర రాఘవ కూడ చేరడంతో అనేకమంది కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఐతే త్వరలో విజయవాడ నగరంలో ఓ కీలకమైన పదవిలో వున్న వైసీపీ నాయకురాలు కూడా బీజేపీలో చేరవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రచారానికి ఆజ్యం పోస్తూ సోమవారం చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మంది మార్బలం లేకుండా కేవలం ఇదారుగురే అయన వెంట ఉన్నారు. ఇదే పందిరిలో ఆయన వెళ్ళాక వచ్చిన మహిళా నాయకురాలు తీరు చూస్తుంటే ఆమె కూడా వెల్లంపల్లి తో అంటి అంటనట్టుగా వుంటున్నారని ప్రచారం నిజమనిపిస్తుంది. ఐతే ఆ మహిళా నాయకురాలు కుటుంబ నేపథ్యం చూసినా ఆమె మామ గతంలో పశ్చిమ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటి చేసి ఓటమి పాలయ్యారు. కాలక్రమంలో ఆమె భర్త ఓ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి 2024 ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా లేకుండా కుమ్మేయడంతో నగరంలో వైసీపీ నాయకులు ఎండిపోయిన చెరువుల్లో చేపల్లా గిలాగిల్లాడడం కంటే ముందుగానే బంగారు భవిష్యత్తు కోసం ప్రణాళికలు తయారు చేసుకొంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల మేయర్లు పెట్టేబేడా సర్దుకొంటున్న తరుణంలో త్వరలో బెజవాడలో కూడా వైసీపీ లో రాజకీయ సంక్షోభం చోటుచేసుకుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా వైసీపీ నుండి ఎవ్వరు పార్టీ మారనున్నాగాని పశ్చిమ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే సుజనా చౌదరి మీరంతా ఎన్డీయే కూటమిలో చేరండి అంటున్నారేగాని పలానా పార్టీ లోనే చేరాలనే నిబంధనలు పెట్టకుండా వ్యక్తిగత స్వేచ్ఛ ఇస్తున్నారు. విజయవాడ అభివృద్ధి కోసం ఎవరు ముందుకు వచ్చినా కూటమి అండగా ఉంటుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు .ఇప్పటికే విజయవాడలో వైసీపీ పడవకి చిల్లులు పడ్డాయి. త్వరలో నగరంలో కీలకమైన పదవి లో ఉన్న వైసిపి ""పడవ సరంగు"" కూడా ఈ మునిగిపోతున్న పడవ దిశ మార్చనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజకీయ పార్టీలు మారంగా లేనిదే మనమెంతా...అనే ఆలోచనలో పలువురు వైసీపీ కార్పొరేటర్లు ఉన్నారని విశ్వసనీయ సమాచారం.

## మిరప పంట మేలైన సాగు విధానాలపై శిక్షణ




**గోనెగండ్ల. ఆగస్టు 27. (వార్తప్రభ ప్రతినిధి)** : తొలకరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్, ఎన్ఎస్ఎస్పి ద్వారా మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమం మిరప పంటలో సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతు సహకార సంఘాలకు,అభ్యుదయ రైతులకు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో రిసోర్స్ పర్సన్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఆచారాలు,సంప్రదాయలు, ఆహారాలవాట్లు,సంస్కృతి,జీవనవిధానం,వ్యవసాయంలో ప్రస్తుతం సుగంధ పంటలైన మిరప,పసుపు,మొదలైన పంటలను సుస్థిరవ్యవసాయా పద్దతిలో పండించడం ద్వారా నాణ్యమైన దిగుబడి మరియు గిట్టుబాటు ధరలు పొందవచ్చు అని తెలిపారు. సుగంధ ద్రవ్యాల బోర్డు కూడా ఈ దిశగా చర్యలు చేపడుతూ,సహాయసహకారాలు అందిస్తుంది. రైతులు పండించిన పంటను గ్రేడుల వారీగా విభజించి అమ్మకాలు జరిపితే రైతులు గిట్టుబాటు ధర పొందవచ్చు. ఈ సందర్భంగా పురుగుల మందు వాడకం తగ్గించాలని సూచించారు. ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భాస్కర్ ప్రతాప్ మాట్లాడుతూ రైతులకు జాతీయ సుస్థిర వ్యవసాయ సుగంధ ద్రవ్యాల కార్యక్రమం ద్వారా శిక్షణ, అవగాహనా కార్యక్రమాలు ఉపయోగించుకొవాలన్నారు. నాణ్యమైన దిగుబడులకు డిమాండ్ ఎక్కువని వివరించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ డిపిఓ సర్వేశ్వర్ రెడ్డి ,ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భాస్కర్ ప్రతాప్ మరియు సిబ్బంది,తొలకరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సీఈఓ రామంజీ,బోర్డ్ సభ్యులు,కోఆర్డినేటర్స్,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## గండ్రాయి జడ్పిలో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం




**జగ్గయ్యపేట ఆగస్టు 27 (వార్తప్రభ)**గండ్రాయి జడ్పిగండ్రాయి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం నిర్వహించారు . దీనిలో ఏ.పీ.జే అబ్దుల్ కలాం లీడ్ ఇండియా 2020 ప్రోగ్రాం ట్రైనర్ రావూరి రాజు జిల్లా షెడ్యూల్ కులాల అధికారిగా పనిచేసే రిటైర్డ్ అయిన వీరు పదో తరగతి విద్యార్థులకు పదవ తరగతిలో 90% కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం ఎంత అవసరం, దాని ద్వారా త్రిబుల్ ఐటీ ఇడుపులపాయ, నూజివీడు ,శ్రీకాకుళం, ఒంగోలు లో ఉచిత ప్రవేశం ఎలా సాధించ వచ్చు అనే విషయాన్ని వివరించి విద్యార్థులలో ప్రేరణ కలిగించారు. భారతదేశం నుండి ఇతర దేశాలలో ఎలా స్థిరపడవచ్చు అన్న విషయాన్ని వివరించుచు ఆ ప్రాధాన్యత తెలియజేశారు .నేటి బాలలే రేపటి పౌరులు అన్న నెహ్రూ ఆశయం ,కలలు కనండి వాటిని సాధించుటకు ఇష్టపడి చదవండి సాధించి తల్లిదండ్రుల పాఠశాల పేరు పతాక స్థాయిలో నిలపండి అన్న అబ్దుల్ కలాం ఆశయం సాధించండి, అంటూ సాగిన కార్యక్రమం విద్యార్థుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమం సాగింది. దీనిలో డి. సైదులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మకు మొక్కులు తీర్చుకున్న కండె మనోహర్ దంపతులు



**పొదలకూరు ఆగష్టు 27 (వార్తాప్రభ)** మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో కొలువైయున్న కోరిన కోరికలు తీర్చే తల్లి భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పోలేరమ్మ తల్లికి ఇదే గ్రామానికి చెందిన కండే మనోహర్ మంగళవారం అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. వేటను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ తల్లిని నమ్ముకుని గత మూడు సంవత్సరాలుగా వ్యాపారం చేస్తూ ఉన్నాను. తనకు మంచి లాభాలు వచ్చి తల్లిదయవల్ల అంతా మంచి జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల క్రితం తాను కోరుకున్న కోరికను తీర్చిన తల్లికి ఈరోజు ముక్కు తీర్చుకున్నట్లు వెల్లడించారు. తల్లి చూపులు నాపైన గ్రామంలో ఉండే ప్రజల పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండే సుబ్బరామయ్య కండే పెంచలయ్య ఉల్లిపాయల వెంకటేశ్వర్లు కొల్లిబోయిన శీనయ్య తెల్లమేకల మస్తానయ్య బండారు. హజరత్ కండే మురళీ కండే వినొద్ రఘు తెల్లమేకల పెంచలయ్య. మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి 3వ వార్షికోత్సవం!



**పొదలకూరు ఆగష్టు 27 (వార్తాప్రభ)** మండలంలోని అంకుపల్లి గ్రామంలో గ్రామ దేవత అంకమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 27 వ తేది నుండి 29 వ తేది వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని గ్రామస్థులు తెలిపారు. 27 వ తేది మంగళవారం అమ్మవారికి కలశ స్థాపన దీపం కార్యక్రమాలు, 28 వ తేది బుధవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో సమిష్టి పొంగళ్లు సమర్పణ కార్యక్రమం, 29వ తేది గురువారం అమ్మవారికి మేకపోతును బలిచ్చే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. కావున భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

## బిజెపి మండల పదాధికారుల సమావేశం



**చేజర్ల ఆగష్టు 27 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గుండాల విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పధాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఉపాధ్యక్షుడు బత్తల కృష్ణయ్య మండల ఇన్చార్జి సి హెచ్ భరత్ పాలుగొన్నారు. భరత్ మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం నమోదు గురించి సూచనలు సలహాలు. అలాగే క్రియాశీల సభ్యత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు కుండ కోటి రెడ్డి సభ్యత్వ ప్రముఖులు కామంచి భద్రయ్య ఆముదం యానాది రెడ్డి బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సిహెచ్ ప్రసాద్ వెంకటరత్నం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురం దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి ఆగస్టు 27 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన మార్కాపురంలోని తుమ్మలచెరువు శ్రీ సయ్యద్ హజరత్ ఖాసీం స్వామి దర్గాను మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దర్శించుకున్నారు. దర్గా ముజావర్లు ఉగ్ర నరసింహారెడ్డి తరపున సదివింపులు సమర్పించి, దర్గాలో ఖాసిం స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లాలోని శాసనసభ్యులు, ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సాగునీరు, త్రాగునీరు అందించేందుకు కృషి-ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఆగస్టు 27 (వార్తప్రభ)**నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సాగునీరు, త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తాతయ్య తెలిపారు. ని యోజకవర్గంలో అన్నదాతలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిశారు. మంగళవారం విజయవాడలో మినిస్టర్ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని మున్నేరు పోలంపల్లి డ్యాం అభివృద్ధికి సంబంధించి, వేదాద్రి ఎత్తిపోదల పథకం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి కోసం అభివృద్ధికి సంబంధించిన నిధులు విషయమై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట కు మంత్రి నిమ్మల రామా



నాయుడుని రావలసిందిగా ఆహ్వానించారు. ముత్యాల, వేదాద్రి, పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్లు పరిశీలించి వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కంచల,వేదాద్రి స్కీమును అభివృద్ధి చేసి పునః ప్రారంభించుకోవాలని భావిస్తున్నట్లు వివరించారు. పోలంపల్లి ఆయకట్టుకు శాశ్వతంగా సాగునీరు అందించేలా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

# ఈ నెల 29 న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

## తెలుగు భాషా సంరక్షణ పై కవి సమ్మేళనం గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవ్యాంధ్ర రచయితల సంఘం సారధ్యంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్- శంకరం వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు ఆగస్టు 29, గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయి. తెలుగు భాషా పరిరక్షణపై కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ వేడుకలకు ఎన్టీఆర్ లిటరేచర్ %ఁ% వెబ్సైట్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్ధన్ ముఖ్యఅతిధిగా హాజరవుతారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైయస్సార్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవిశంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీమతి కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

■ ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే రామ్మోహనరావు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెట్టి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కే రామ్మోహనరావు అన్నారు. కాకపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలను తెలియజేసే నమూనాలు, పలు అంశాలతో కూడిన ప్రదర్శనను 'కాస్మోక్రుయిజ్' పేరుతో నిర్వహించింది. ఇస్రో నుంచి వచ్చిన వాహనంతో పాటుగా ఆ సంస్థ బృందం సహకారంతో రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ఆచార్య కే రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ప్రదర్శనను ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పంపిన తొలి ఉపగ్రహం ఆర్యభట్ట నుంచి ఇటీవల పంపిన చంద్రాయన్%-%3 వరకూ అద్భుతమైన విజయాలను సాధించిందన్నారు. ప్రపంచంలోనే తక్కువ ఖర్చుతో నాణ్యతతో కూడిన విస్తృత ప్రయోజనాలను సాధించే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన ఘనత ఇస్రోకు ఉందన్నారు. ప్రపంచ మానవాళి వికాసానికి వినియోగించబడే అనేక ఉపగ్రహాలను ఇస్రో అంతరిక్షంలోకి పంపిందన్నారు. విద్యార్థులు వాటి గురించి తెలుసుకోవాలన్నారు. వాటి నుంచి స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలన్నారు. అబ్దుల్‌కలామ్ వంటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థులు తెలుసుకోవాలనే తపనను పెంపొందించుకొని జీవితంలో సగం సమయాన్ని విద్యకు కేటాయిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. తప్పకుండా శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని వివరించారు. ఇస్రో సహకారంతో అద్భుతమైన ప్రదర్శనను కేబీఎన్ కళాశాల యజమాన్యం నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలోని వంద వరకూ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించామన్నారు. ఇస్రో సాధించిన విజయాలను తెలియజేయటంతో పాటుగా వారిలో స్ఫూర్తిని నింపే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో అద్భుతమైన విజయాలను అందుకోవటానికి ఈ విధమైన కార్యక్రమాలు అండగా ఉంటాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి అధ్యక్షత వహించారు. ఇస్రో బృందం ఎం అనీల్, ఎం శ్రీనివాసరావు, పీ శ్రీనివాసరావు, ఎస్ కిషోర్‌బాబు కళాశాల పాలకవర్గ కోశాధికారి ఎం హరగోపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ కే రామకృష్ణ, పీఎల్ రమేష్, ఫిజిక్స్ విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజు దాత వర్రే హనుమాన్ ప్రసాద్ సహకారంతో అన్న క్యాంటీన్.

## దాతల సహకారంతో 70వ రోజు చేరిన అన్న క్యాంటీన్ నిర్వహణ.

**కైకలూరు ఆగస్టు 27 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, కైకలూరులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 70రోజుకు చేరింది. ఈరోజు అన్నదాతగా వర్రే హనుమాన్ ప్రసాద్ కైకలూరు నియోజకవర్గం కాపు సంఘ అధ్యక్షులు మరియు కృష్ణాజిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు వారి పుట్టినరోజు సందర్భంగా వారి సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పులా రాజి మాట్లాడుతూ,పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు దాతల సహాయంతో,నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 70రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని దాతలను,మరొక్కసారి అభినందిస్తున్నామని తెలిపారు. ఈరోజు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారంగా ప్రారంభించేంతవరకు ఇలాగే కొనసాగిస్తామని,ఈరోజు కైకలూరు నియోజకవర్గం జనసేన నాయకులు తులసి పూర్ణ, బొక్క వెంకట్రావు,అద్దంకి రమేష్ రాజు, పుప్పాల సూర్య ప్రకాష్, రామాయణం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# మీకోసం సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం!!!

## అర్జీలు నిర్ణయిత సమయంలో పరిష్కరించాలి

**మచిలీపట్నం ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మీకోసం అర్జీల పరిష్కారంలో సరైన విధానం అనుసరించేలా క్షేత్రస్థాయి అధికారులను చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమ విభాగం సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మీకోసం అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.జి.ఆర్.ఎస్.వెబ్ సైట్లో జిల్లాకు సంబంధించి వచ్చిన కొన్ని అర్జీలు, సంబంధిత





ప్రభుత్వ శాఖలు పరిష్కరించిన వివరాలు పరిశీలించారు. అర్జీదారులు తమ దరఖాస్తులలో ఏ సమస్యలు ప్రస్తావించారు లేదా ఏ విజ్ఞప్తులు చేశారు, అందులకు సంబంధిత అధికారులు అప్లోడ్ చేసిన సమాధానం ఏమిటో జిల్లా కలెక్టర్ గమనించారు. అనంతరం సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి వారు తెలిపిన సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అధికారి ఎవరైనా సంప్రదించారా లేదా వారికి సమాధానం తెలిపారా లేదా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొందరు అర్జీదారులు తమకు వ్రాత మూలకంగా సమాధానం ఇవ్వలేదని తెలపడం జరిగింది. అంతేకాక సంబంధిత శాఖల అధికారులతో కూడా మాట్లాడగా వారు కూడా అర్జీదారులకు సమాధానం పంపలేదని, కలెక్టరేట్లో దరఖాస్తు ఇచ్చారు కాబట్టి వారు సమాధానం పంపుతారని తెలపడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇకపై సంబంధిత శాఖ అధికారి అర్జీపై తీసుకున్న పరిష్కార వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడమే కాకుండా సంబంధిత అర్జీదారునికి కూడా వ్రాత మూలకంగా సమాధానం తెలిపే విధంగా జిల్లా అధికారులందరూ వారి క్షేత్రస్థాయి అధికారులందరిని చైతన్య పరచాలన్నారు. అంతేకాకుండా అర్జీ వచ్చినప్పుడు సంబంధిత అర్జీదారుని కలిసి వారి సమస్యపై చర్చించి వాస్తవ విషయాలను వివరించి సరైన సమాధానం వ్రాత మూలకంగా తెలియజేయాలన్నారు. ఇకపై తాను యాదృచ్ఛికంగా కొన్ని ప్రభుత్వ శాఖల ద్వారా పరిష్కారం అవుతున్న అర్జీల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలిస్తానన్నారు. అలాగే జిల్లా అధికారులు కూడా వారి శాఖకు చెందిన క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరిస్తున్న అర్జీలను గమనించి ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులందరికీ ఒక సందేశం ద్వారా సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లోని మీకోసం విభాగం సిబ్బంది కూడా వారికి కేటాయించిన ప్రభుత్వ శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీలను ఎలా పరిష్కరించారో ఆన్లైన్లో గమనించి, సంబంధిత అధికారులు, అర్జీదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని నిర్ణీత నమూనాలో వివరాలను పొందుపరిచి తన పరిశీలనకు అందజేయాలన్నారు. అర్జీదారునికి సమాధానం తప్పుగా ఇచ్చి ఉంటే ఆ విషయాన్ని తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, కలెక్టరేట్ గ్రీవెన్స్ పర్యవేక్షకులు బేగ్, కలెక్టరేట్ మీకోసం విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# చవితి పందిళ్ళ ఏర్పాటుకు ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరి...

■ రసాయన రహిత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయండి.. ■ చవితి పందిళ్ళ నిర్వహణలో భద్రత చర్యలను పాటించండి.. ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి పండుగా సందర్భంగా జిల్లాలో వినాయక పందిళ్ళు ఏర్పాటు చేసే నిర్వహకులు తప్పనిసరిగా అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని, సాధ్యమైనంత మేరకు రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో చవితి పందిళ్ళను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక చవితి పందిళ్ళ నిర్వహణ, విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. జి. సృజన మంగళవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా జిల్లాలో పందిళ్ళను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేందుకు చవితి పందిళ్ళను ఏర్పాటుచేసే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా మాత్రమే పోలీస్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పందిళ్ళ ఏర్పాట్లకు నిర్వహకులు అన్‌లైన్ ద్వారా చేసుకున్న ధరఖాస్తులను పోలీస్, అగ్నిమాపక, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అనుమతి మంజూరు చేయాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీసం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకుని వారి వివరాలు గుర్తింపు కార్డులను అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు విగ్రహాల ఏర్పాటుకు ప్రైవేట్ స్థలమైతే స్థల యాజమాని నుండి, ప్రభుత్వ స్థలం అయితే సంబంధిత పంచాయతీ మున్సిపల్ అధికారుల అనుమతి పొంద వలసి ఉంటుందన్నారు. ఏర్పాటు చేసే విగ్రహం ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం మార్గం ఉపయోగించే వాహన వివరాలను



ముందుగానే పొందుపరచాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు మట్టి విగ్రహాలు లేదా రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా నిర్వహకులు ప్రోత్సహించాలన్నారు. పందిళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ల వద్ద ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. పందిళ్లలో ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణ వలన షార్ట్ సర్క్యూట్‌లకు తావులేకుండా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచాలని మత్స్య శాఖ అధికారులను, ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో 2328 విగ్రహాలు, నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా పందిళ్లను ఏర్పాటు చేసుకునే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని సూచించడం జరిగిందన్నారు. పందిళ్ల వద్ద పోలీస్ పహర ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పందిళ్లలో అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. భద్రత కొరకు రాత్రి సమయంలో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపాల ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రదేశాలలో క్రేయిన్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాలలోనే కాకుండా కాలువలు నదీ పరివాహక ప్రాంతాలలో విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశాలు ఉంటాయని అటువంటి ప్రదేశాలను ముందుగానే గుర్తించి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటు నిమజ్జనం కార్యక్రమాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ కోరారు. ఈ సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, కె.యం మహేశ్వరావు, కె. చక్రవర్తి, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, అగ్నిమాపక అధికారి ఎ.వి. శంకర్‌రావు, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డివోలు బి.హెచ్ భవానిశంకర్, కె. మాధవి, ఎ. రవీంద్రరావు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె. మహేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు మాతృమూర్తి బంగారమ్మ మృతి

■ నివాళులర్పించిన పలువురు సిపిఎం, సిఐటియు నాయకులు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాతృమూర్తి, సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు బోయి బంగారమ్మ (68) మంగళవారం ఉదయం మృతిచెందారు. ఆమెకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు బోయి సత్యబాబు 50వ డివిజన్ కార్పొరేటర్ వున్నారు, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బోయి బంగారమ్మ రెండు రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ



మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె భౌతిక కాయాన్ని పశ్చిమ నియోజకవర్గం గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో గల కార్పొరేటర్ బోయి సత్యబాబు నివాసం వద్ద ఉంచారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ ప్రజాశక్తి సంపాదకులు తులసీదాస్, ప్రజాశక్తి ఏజిఎం అచ్యుతరావు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జ్ కారసాల శ్రీనివాసరావు, ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి ఎం. సీతారాములు, ఇ.వి. నారాయణ, వెంకశ్వరరావు (చౌదరి), అల్యూమినియం రేకు మట్నా యూనియన్ (సిఐటియు) సెక్రటరీ పి. దుర్గారావు, అధ్యక్షులు అమరేంద్ర, జాయింట్ సెక్రటరీ నాగ, దుర్గారావు, మహంతిపురం ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బోయి వెంకట రమణ, చిల్లా వెంకట రెడ్డి, సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, కోట కళ్యాణ్, కృష్ణ, సిపిఎం నాయకులు నాగేంద్ర ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. వెంకటేశ్వరరావు, కమల, జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీనివాసరావు, 50వ డివిజన్ టిడిపి నాయకులు కొప్పుల గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు కంప గంగాధర రెడ్డి, పలువురు స్థానికులు, సిపిఎం, సిఐటియు నాయకులు బోయి బంగారమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఆమె మరణం తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తెలిపారు.

**నేడు బోయి బంగారమ్మ భౌతిక కాయాన్ని ఎన్ఆర్ మెడికల్ కళాశాలకు అప్పగించనున్న కుటుంబ సభ్యులు**

కార్పొరేటర్ బోయి సత్యబాబు మాతృమూర్తి బోయి బంగారమ్మ భౌతిక కాయాన్ని 28వ తేదీ బుధవారం ఉదయం ఎస్ఆర్ఐ మెడికల్ కళాశాలకు అప్పగించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బంగారమ్మ భౌతిక కాయం ఎన్ఆర్ వైద్య విద్యార్థులకు నైపుణ్యత పరీక్షల కోసం తాము తమ తల్లిని ఎస్ఆర్ మెడికల్ కళాశాలకు అప్పగిస్తున్నట్లు కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు.

# నిత్యాన్నదాన పథకమునకు విరాళం



**జగ్గయ్యపేట ఆగస్టు 27 (వార్తప్రభ)**మండలం లోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు హైదరాబాద్ వాస్తవ్యులు కే కనకదుర్గ 10116 రూపాయలు విరాళంగా ఇచ్చి ఉన్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేయటం జరిగినది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం కే టి ఎన్. వి ప్రసాద్ తెలిపియున్నారు

# విష జ్వరాలు పై ప్రజలకు వైద్యాధికారి సూచనలు

■ రెడ్డిగూడెం మండల ప్రజలకు, వైద్య ఆరోగ్య శాఖ తరపున, మండల వైద్యాదికారి డాక్టర్. మణిబాబు విజ్ఞప్తి.



**రెడ్డిగూడెం ఆగస్టు 27 (వార్తాప్రభ ప్రతినిధి ):**వర్షాకాల సీజన్ లో దోమలద్వారా వచ్చే జ్వరాలు, అనగా వైరల్ జ్వరాలు,డెంగీ, మలేరియా, చికెన్ గునియా, బోధకాలు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నది. మరియు నీరు, ఆహారపదార్ధాలు, కలుషితం కావటం ద్వారా,వాంతులు, విరోచనాలు (అతిసార)టైఫాయిడ్, కలరా, వ్యాధులు ప్రభలే అవకాశం వున్నదని డాక్టర్ తెలియజేసారు. కావున మండల ప్రజలు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకొనవలసిందిగా తెలిపారు 1)ప్రతి ఒక్కరు రాత్రులు దోమతెరలు వాడవలెను 2)సాయంత్రం "5"గంటల నుండి కిటికీలు, తలుపులు మూసివుంచవలెను. 3)ఇంటిచుట్టూ పరిసరాలు పరిశుభ్రం గా ఉంచవలెను 4)కాచి చల్లార్చిన నీటిని తాగాలి. 5)శుభ్రమైన నీటిని తాగవలెను. 6)చేతులు శుభ్రంగా భోజనానికి ముందు, తిన్నాతర్వాత మరియు మల,మూత్రాలకు వెళ్లిన తర్వాత, చేతులను, కాళ్ళను, సబ్బుతో కడుగు, కొనవలెను. 7)మంచి పోషక పదార్ధాలు తీసుకొనవలెను. ఇంటింటికి మా వైద్య సిబ్బంది, జ్వరాలు, వాంతులు, విరోచనాలు గురుంచి వాకబు చేస్తున్నారు. 8)అర్హత కలిగిన వైద్యులు దగ్గరికి, వెళ్లి వైద్యం చేపించుకొనవలెనని వైద్యాధికారి తెలియజేసారు. ఏదైనా అనారోగ్యం, జ్వరం, నెప్పులు, వాపులు వున్నయెడల, ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి, చికిత్స చేయుంచు కొనవలసినదిగా కోరారు. మరియు రెడ్డిగూడెం మండల అన్ని గ్రామాలలో, మా వైద్య సిబ్బంది ద్వారా మెడికల్ క్యాంపులు నిర్వహించుచున్నాము. చికిత్స చేయించుకోవాలని డాక్టర్. మణిబాబు తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి అదే విధంగా హెల్మెట్ ధరించాలి- సీఐ. వైవీ .ఎల్. నాయుడు



**నందిగామ ఆగస్టు 27 (వార్తప్రభ):** యన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో వాహనాలు తనిఖీ చేసిన సీఐ వైవీ ఎల్ నాయుడు లైసెన్స్ మరియు హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారుద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనార్లకు వాహనాలు ఇస్తే ప్రమాదమని సిఐ అన్నారుపట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండాట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కు ఆదేశాలు జారీ చేశారు

# అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలి

**–ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు**



**విస్సన్నపేట ఆగస్టు 27 (వార్తా ప్రభ)** ప్రభుత్వ అధికారులు అంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి గా పనిచేయాలని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. ప్రభుత్వపరంగా అందించే పథకాలను అర్హులైన పేదలకు అందించే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పై నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్వో నోరు పట్టని కాకమ్మ కథలు వంటి ఊసుపోని మాటలు మాట్లాడటం గెజిటెడ్ స్థాయి అధికారి తన స్థాయిని దిగజార్చుకోవటమేనన్నారు. నియోజకవర్గంలో దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేను తన విధులు మానుకొని వచ్చిన వారితో బాతాఖాని కొట్టుతూ ఒక ఎమ్మార్వో అసత్యాలు ప్రచారం చేయటం విచారకరమన్నారు. దూర ప్రాంతం నుండి వచ్చే హై స్కూల్ నందు చదువుకునే బాలికలు కొరకు ఉచితంగా సైకిళ్లు ఇస్తానని అన్న ఆయన మంచి మనసుకు గాయం తగిలేలా మాట్లాడటం తప్పునర్ర అన్నారు. నియోజకవర్గంలో లాప్టాప్ లు పేదలకు ఆర్థిక చేత గుడి మసీదు చర్చిలు తదితరాల నిర్మాణాలకు ఆర్థిక వితరణ ముస్లిం ఆడపడుచులకు దుస్తులు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో పాటు తొలిసారి శ్రీనివాస కళ్యాణాన్ని లోక కళ్యాణం కొరకు నిర్వహించిన మరపురాని మరువలేని మహోన్నత వ్యక్తి తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పై దుష్ప్రచారం చేయటం వెనుక ఉన్న హస్తం ఎవరన్నది నిగ్గు తేలాలి అన్నారు.

# కోలవెన్నులో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కంకిపాడు ఆగస్టు 27(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కోలవెన్ను గ్రామంలో సోమవారం కొలుసు బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలును ఉపసర్పంచ్ కంచర్ల చిన్ని, మాజీ సర్పంచ్ కంచర్ల శేషగిరి వచ్చిన భక్తులకు వృద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు, పెద్దలకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి గెలిచిన వారికి వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేశారు. చిన్నారులు, పెద్దలు ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# నారా రోహిత్.. అందుకే ఐదేళ్ల బ్రేక్



మంచి టాలెంటెడ్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న నటుడు నారా రోహిత్. బాణం సినిమాతో హీరోగా కెరియర్ ప్రారంభించిన నారా రోహిత్ కమర్షియల్ జోనర్ మూవీస్ ఎక్కువ ట్రై చేయలేదు. సోలోతో సూపర్ హిట్ అందుకున్న తర్వాత కాస్త కంటెంట్ అండ్ డ్రామా బేస్డ్ సినిమాలు చేసాడు. ఇలా చేసిన సినిమాలలో కొన్ని పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్నాయి. ప్రతినిధి, అసుర, అప్పట్లో ఒకడుండేవాడు, రౌడీ ఫెలో లాంటి సినిమాలు నారా రోహిత్ టేస్ట్ ని తెలియజేస్తాయి. నటుడిగా ప్రతి సినిమాలో కూడా తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ని నారా రోహిత్ ఇచ్చాడు. డిఫరెంట్ కథలతోనే అతని కెరియర్ ఎక్కువగా సాగింది. 2018లో చివరగా నారా రోహిత్ నుంచి వీరభోగవసంతరాయులు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. డిఫరెంట్ అటెంప్ట్ గా అనిపించిన ఈ మూవీ కమర్షియల్ గా ఫెయిల్ అయ్యింది. 2017లో హీరోగా నాలుగు సినిమాలు చేశాడు. వీటిలో ఏ ఒక్కటి సక్సెస్ కాలేదు. వీరభోగ వసంతరాయులు తర్వాత నారా రోహిత్ ఐదేళ్లు గ్యాప్ తీసుకొని ప్రతినిధి 2 సినిమాతో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు. అదేమీ అంతగా సక్సెస్ కాలేదని ఆయన స్వయంగా ఒప్పుకున్నారు. ఇక సుదరకాండ అనే మూవీతో త్వరలో సందడి చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ మూవీ టీజర్ రిలీజ్ ఈవెంట్ లో మీడియాతో నారా రోహిత్ మాట్లాడారు. ఐదేళ్లు కెరియర్ కి బ్రేక్ రావడానికి కారణం ఏంటని మీడియా ప్రతినిధులు నారా రోహిత్ ని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పొలిటికల్ గా కూడా ఈ ఐదేళ్లు నారా రోహిత్ సినిమాలు చేయకపోవడానికి టీడీపీ అధికారంలో లేకపోవడమే కారణం అనే ప్రచారం జరిగింది. దీనిపై కూడా మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. 2017, 18లో వరుసగా ఫెయిల్యూర్స్ తో చాలా డిజపాయింట్ అయ్యి కొంతకాలం విరామం తీసుకోవాలని అనుకున్న. తరువాత కుటుంబ సమస్యలతో వ్యక్తిగతంగా కొంతకాలం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే సమయంలో కథల ఎంపికలో కూడా కన్ఫ్యూజన్ వలన ఎక్కువ గ్యాప్ వచ్చేసింది. వీటిని దాటుకొని వచ్చేసరికి ఈ సమయం పట్టింది. సుందరకాండ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది ఎలక్షన్స్ కి ముందే అని నారా రోహిత్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# దంతాలపల్లి మండలంలో వృక్ష బకాసురులు

- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు
- అక్రమ కలప రవాణాను అడ్డుకునేది ఎన్నడు?
- ఈ అక్రమ దందాకు ఫారెస్ట్ అధికారుల అండదండలే కారణమని ఆరోపణ
- పగలు రేయి అనకుండా అక్రమంగా కలప రవాణా చేస్తున్న చోద్యం చూస్తున్న బీట్ ఆఫీసర్
- ఫారెస్ట్ అధికారులు ఉన్నట్టా లేనట్టా విమర్శిస్తున్న స్థానికులు



**దంతాలపల్లి ఆగస్టు 27 (వార్తా ప్రభ)**స్థానిక మండల కేంద్రంలో వృక్ష బకాసురులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం చోద్యం చూస్తుండడం చర్చిని అంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు వన మహోత్సవ కార్యక్రమాలను బృహ తరంగా చేపడుతుంటే, ఫారెస్ట్ అధికారులు మాత్రం, ఈ కార్యక్రమానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పడానికి దంతాలపల్లి మండల కేంద్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న కల్ప రవాణా సాక్ష్యంగా కనిపించడం విశేషం, అధికారుల తీరు చూస్తుంటే వృక్షాలను రక్షించాల్సిన వారే వృక్షభక్షకులకు కొమ్ము కాయడం, దీనికి కారణమని పలు అనుమానాలకు తావిస్తుంది. దీనికి కారణం ఫారెస్ట్ అధికారులకు మామూలు అందుతున్నాయని వాదంతులు వినిపిస్తున్నాయి కానీ స్థానికులు మాత్రమే ఇది నిజమే అంటున్నారు.వృక్షభక్షకులు మాత్రం ఫారెస్ట్ అధికారులాగా మండలంలో చలామణి అవుతున్నారని స్థానికులు ముచ్చటిస్తున్నారు. నరసింహుల పేట దంతాలపల్లి మండలాల పరిధిలో ఈ అక్రమ కల్ప రవాణా జరుగుతుందని పలుమార్లు అధికారులకు తెలియజేసిన చర్యలు శూన్యమని, ప్రజల చెప్పుకొస్తున్నారు. దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేట జిల్లా సరిహద్దు ప్రాంతాలకు బొగ్గుబట్టీలకు ఈ అక్రమ కలప రవాణా జరుగుతుందని, దీన్ని అడ్డుకునే నాధుడే లేకపోవడం, చర్చనీయాంశంగా మారాయి. ఇకనైనా ఫారెస్ట్ జిల్లా అధికారులు స్పందించి, అక్రమ కల్ప రవాణా చేసి అక్రమార్కులపై, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, వృక్షాలను రక్షించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అలా చర్యలు చేపట్టకపోతే దంతాలపల్లి నరసింహుల పేట మండలాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై జిల్లా ఫారెస్ట్ ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?

# మొక్కులు చెల్లించుకున్న బోడింబాయి గ్రామస్తులు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించిన ఎంఎల్ఏ పులివర్తి నాని



**చంద్రగిరి ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: చంద్రగిరి మండలం, కల్ రోడ్ పల్లి పంచాయతీ, బోడుంబాయి గ్రామస్థులు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవత దేశమ్మకు మాజీ సర్పంచ్ కెసి నాయుడు వారి కుటుంబ సభ్యులు మొక్కుకున్నారు. గత సంవత్సరం అక్రమంగా అరెస్టు చేయడంతో దిగ్భ్రాంతికిలోనై గ్రామ దేవత దేశమ్మకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న ప్రజలు సుఖశాంతులతో జీవించాలన్నా ఇద్దరు గెలవాలని గ్రామ దేవతకు మొక్కుకున్నారు. అఖండ మెజారిటీతో గెలవడంతో మంగళవారం గ్రామదేవత దేశమ్మకు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. మాజీ సర్పంచ్ కెసి నాయుడు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. గ్రామ ప్రజలతో కలసి దేశమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులకు, కార్యకర్తల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు , ఇతరులు పాల్గొన్నారు.

# పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ లు తో సమావేశం



**జగ్గయ్యపేట ఆగస్టు 27 (వార్తప్రభ)**మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలు మరియుూ రూరల్ మండలం సచివాలయంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ మరియు నూతనంగా ఎన్నికైన పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ లు తో మీటింగ్ ఏర్పాటు చేయడమైనదని ఎంఈఓ ఎల్. చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇకనుండి పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు మరుగుదొడ్ల శుభ్రత పరిశుభ్రత సంబంధించిన ఫోటోలు తీసే బాధ్యతలను వెల్ఫేర్ సెక్రెటరీ అప్పగించడమైనది కావున ప్రతి సోమవారం ,గురువారం సెక్రటరీలు చూడవలెనని. ప్రతి బుధవారం శుక్రవారం పేరెంట్ కమిటీ చైర్మన్ లు పాఠశాలను విధిగా తనిఖీ చేసి పాఠశాల బాగోగులను చూసి ఫోటోలను అప్లోడ్ చేయవలెనని ఇలా చేయటం వల్ల విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యతోపాటు ఆరోగ్యం కూడా బాగుపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ సెక్రటరీలు, వివిధ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లు, హెడ్మాస్టర్ ,సి ఆర్ పి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సారధి ప్రధానోపాధ్యాయులు 15 వార్డ్ అధ్యక్షత వహించినారు.

# ఇసుక నిల్వలపై తాజా పరిస్థితిని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో 28వ తేదీ బుధవారం నాటికి 56 నిల్వ కేంద్రాలలో 16,65,586 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మంగళవారం ఒక్కరోజే 35,523 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం 2,739 దరఖాస్తులు గనుల శాఖకు అందాయన్నారు. వీరిలో 2,545 మంది దరఖాస్తు దారులకు 33,181 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుకను అందించటం జరిగిందని మీనా వివరించారు. తేదీ మారే సమయానికి దరఖాస్తుదారులు అందరికే ఇసుక చేరుతుందన్నారు.

# ఎమ్మెల్యే పై బురద చల్లటం సిగ్గుచేటు



**. విస్సన్నపేట ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పై మండల మేజిస్ట్రేట్ బురద చల్లడం పట్ల విస్సన్నపేట మండల టిడిపి ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరువూరు నియోజకవర్గ ప్రజానీకం విలువలకు విశ్వసనీయతకు అద్దం పడుతూ వేలాది ఓట్లు మెజారిటీతో పట్టం కట్టిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పై అవినీతి దూషణలకు పాల్పడటం విచారకరమన్నారు. నిజానిజాలు తెలియకుండా మాట్లాడటం ఎమ్మార్వో కి తగదు అని ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) తెలుగు మహిళ ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెళ్ల నాగమణి, జిల్లా నాయకులు ఆకుల రాద, తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ఆసుపత్రి కమిటీ సభ్యులు మురుగుల ప్రసాద్, పల్లెపాం రాంబాబు, ఎం ప్రభాకర్, పలగాని మాధవరావు కొంగల శ్రీను స్టాలిన్ కేజీ స్వామి అబ్బినేని మల్లి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి పాపయ్య యాదవ్ నగర్ లో యాదవ సంఘ సభ్యులు నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వీధిలో కుక్కల బెడద ఇంట్లో దోమల బెడద

కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు



**జవహర్ నగర్,ఆగస్టు,27:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెన్నపూర్ నుండి అంబేద్కర్ నగర్ వరకు గల పలు కాలనీలలో ఒక వైపు కుక్కల బెడద మరోవైపు దోమల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వీధి కుక్కల వల్ల చిన్న పిల్లలు ఇంట్లో నుండి బయటికి వెళ్లలేని పరిస్థితి ఉందని. కాలనీవాసులు జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి అన్ని కాలనీలలో పర్యవేక్షించి తగిన జాగ్రత్తలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఫేస్ -2 బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కుల భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, లక్ష్మణ్ గౌడ్, గణేష్, వీరాస్వామి,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 587 దరఖాస్తులు



**హైదరాబాద్, ఆగస్టు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 587 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 118, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 94, విద్యుత్ శాఖ కు సంబంధించి 88, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 48, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 192 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సైబర్ నేరగాళ్ల వలకు చిక్కవద్దు.

సీఐ కే. ఈశ్వరరావు




**చల్లపల్లి: అవనిగడ్డ: ఆగస్టు 27(వార్తాప్రభ ప్రతినిధి)** ఆత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళ వలకు చిక్కవద్దని చల్లపల్లి సీఐ కే. ఈశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త నెంబర్ లనుండి వచ్చే లింకు లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లిస్తామని ఆశ చూపే ఏ విధమైన ప్రకటనలు నిజం కాదన్నారు .మనిషి అత్యాశను ఆసరాగా తీసుకోని సైబర్ నేరగాళ్ళ తమ కార్యకలాపాలు సాగిస్తుంటారని అటువంటి వాటికి దూరంగా ఉండటమే ఉత్తమమన్నారు. ఏ బ్యాంకు వారుకూడా ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు తెలపమని కొరరని అలాంటి మెసేజ్ లు వస్తే వాటిని నమ్మవద్దన్నారు. ఇతర దేశాలనుండి వచ్చే ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడం ఉత్తమమన్నారు. మారుతున్న కాలానికికనుగుణంగా సైబర్ నేరగాళ్ళు కొత్త విధానలతో మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. చల్లపల్లి లో ఒక వ్యక్తి ఇటీవల బ్లాక్ ట్రేడింగ్ యాప్ ద్వారా రూ. 27 లక్షలు పోగొట్టుకున్న సంఘటన జరిగిందన్నారు .లోన్ యాప్ ద్వారా ఎవ్వరు లోన్ తీసుకోవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్ కు సమాచారం అందించాలని చెప్పారు. వ్యాపారస్తులు తమ షాపుల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్ ఐ పి. సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# చవితి పందిళ్ళ ఏర్పాటుకు అన్‌లైన్ అనుమతి తప్పనిసరి...

● రసాయన రహిత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయండి.. ● చవితి పందిళ్ళ నిర్వహణలో భద్రత చర్యలను పాటించండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి. సృజన




**విజయవాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** వినాయక చవితి పండుగా సందర్భంగా జిల్లాలో వినాయక పందిళ్ళు ఏర్పాటు చేసే నిర్వహకులు తప్పనిసరిగా అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని, సాధ్యమైనంత మేరకు రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో చవితి పందిళ్ళను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక చవితి పందిళ్ళ నిర్వహణ, విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. జి. సృజన మంగళవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్యా సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా జిల్లాలో పందిళ్ళను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేందుకు చవితి పందిళ్ళను ఏర్పాటుచేసే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా మాత్రమే పోలిస్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పందిళ్ళ ఏర్పాట్లకు నిర్వహకులు అన్‌లైన్ ద్వారా చేసుకున్న ధరఖాస్తులను పోలీస్, అగ్నిమాపక, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అనుమతి మంజూరు చేయాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీసం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకుని వారి వివరాలు గుర్తింపు కార్డులను అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు విగ్రహాల ఏర్పాటుకు ప్రైవేట్ స్థలమైతే స్థల యాజమాని నుండి, ప్రభుత్వ స్థలం అయితే సంబంధిత పంచాయతీ మున్సిపల్ అధికారుల అనుమతి పొంద వలసి ఉంటుందన్నారు. ఏర్పాటు చేసే విగ్రహం ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం మార్గం ఉపయోగించే వాహన వివరాలను ముందుగానే పొందుపరచాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు మట్టి విగ్రహాలు లేదా రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా నిర్వహకులు ప్రోత్సహించాలన్నారు. పందిళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ల వద్ద ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. పందిళ్లలో ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణ వలన షార్ట్ సర్క్యూట్‌లకు తావులేకుండా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచాలని మత్స్య శాఖ అధికారులను, ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో 2328 విగ్రహాలు, నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా పందిళ్లను ఏర్పాటు చేసుకునే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని సూచించడం జరిగిందన్నారు. పందిళ్ల వద్ద పోలీస్ పహర ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పందిళ్లలో అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. భద్రత కొరకు రాత్రి సమయంలో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపాల ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రదేశాలలో క్రేయిన్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాలలోనే కాకుండా కాలువలు నదీ పరివాహక ప్రాంతాలలో విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశాలు ఉంటాయని అటువంటి ప్రదేశాలను ముందుగానే గుర్తించి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటు నిమజ్జనం కార్యక్రమాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ కోరారు. ఈ సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, కె.యం మహేశ్వరరావు, కె. చక్రవర్తి, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, అగ్నిమాపక అధికారి ఎ.వి. శంకర్‌రావు, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డివోలు బి.హెచ్ భవానిశంకర్, కె. మాధవి, ఎ. రవీంద్రరావు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె. మహేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**కంకిపాడు,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పులూరు కోలవెన్ను గ్రామాలలో మంగళవారం వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో చెట్లు పెంచాలని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ పంపిణీ చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా ఉప్పులూరులో గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు ఎ. ధనయ్య, రాధాకృష్ణ, కొండవీటి శివయ్య మొక్కలు నాటారు. అదే విధంగా కోలవెన్ను గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు తుమ్మల జగదీష్, టిడిపి మరియు జనసేన నాయకులు మొక్కలు పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఈ వర్షాకాలంలో మొక్కలు పెట్టి పెంచాలని పిలుపునిచ్చారు.

## మెగా మెడికల్ క్యాంపు పోస్టరు ఆవిష్కరణ




**అమలాపురం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీమతి నల్లా ఇంద్రాణి మెమోరియల్ సౌజన్యంతో జిఎస్ లైవ్ హాస్పిటల్ రాజమండ్రి వారి చే మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు నల్లా శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో పలువురు జనసేన నేతలు పోస్టర్ను ఆవిష్కరించారు. గత సంవత్సరం లానే భారీ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్ట్ 31, సెప్టెంబర్ 1 వ తేదీలలో, ముస్లిం శాధి ఖానా, అమలాపురం టౌన్ బ్యాంకు ఎదురుగా,నల్ల వంతెన రోడ్డు,అమలాపురం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు.దీనికి సంబంధించిన పోస్టరును ఈమెగా మెడికల్ క్యాంపును నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ కౌన్సిలర్స్,వీర మహిళలు, అత్యధిక సంఖ్యలలో అమలాపురం నియోజకవర్గ నాయకులు జనసైనికులు పాల్గున్నారు.

## అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం : ఇఓ కూచిపూడి శ్రీనివాస్




**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 27 (వార్తాప్రభ) :** అన్నదాన కార్యక్రమం లో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగటం పూర్వజన్మ సుకృతం అని మానవసేవను మించిన సేవ మరొకటి లేదని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఇఓ కూచిపూడి శ్రీనివాస్ అన్నారు. ప్రతి మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తుంటారు. ఈ వారం అన్నసమారాధన కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ కు చెందిన కీర్తిశేషులు మాదల బాబురావు కుటుంబ సభ్యులతో పాటు కుమార్తె కాకాని సత్యవాణి సహకరించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరిగే ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం లభించే అవకాశం అందరికి ఉండదన్నారు. మనం చేసే ప్రతి పని వెనుక భగవంతుని సహకారం ఉంటుందని దాతల సహకారంతో రానున్న రోజుల్లో అన్నసమారాధన కార్యక్రమాన్ని విస్తృతం చేస్తామని ఈవో శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది , అర్చకులు , సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాదాల బాబూరావు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభ కు ఉపకారం

● మోస్ట్ ఆధ్వర్యంలో 35 మంది కి ఉపకారవేతనాలు అందజేత



**మైలవరం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :**స్థానిక ఎస్.ఎస్.కె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో మంగళవారం మైలవరం మోస్ట్ (MOST) ఆధ్వర్యంలో 35 మంది కి ఉపకారవేత నాలు అందజేశారు.మండల స్థాయిలో పదో తరగతి లో ప్రతిభ కనబరిచిన 16మంది విద్యార్థినీ విద్యార్థులకు, మరో 19మంది అనాథ మరియు దివ్యాంగ పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల రెండో విద్యాశాఖ అధికారి ఎల్.బాలు మాట్లాడుతూ మోస్ట్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు.చైర్మన్ చనమోలు వర ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ద్వారా విద్య, వైద్య రంగానికి కు సంబందించిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళి కలు రచిస్తున్నామని తెలియజేశారు. మోస్ట్ ముఖ్య సలహాదారు కాటమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగడానికి ఈ ఉపకార వేతనాలు సహాయపడతాయ ని అన్నారు.వైస్ చైర్మన్ ఏ.విట్టల్ బాబు మాట్లాడుతూ ఉపకార వేతనం పొందిన విద్యార్థులు భవిష్యతులో మంచి హెూదా లలోకి వెళ్ళాక సహాయం చేయాలనీ కోరారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అండ్ కోశాధికారి గూడూరు నాగిరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో ప్రతిభచూపిన వారికి స్థానికి లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు నార్త్ సౌత్ ఫౌండేషన్, లకిరెడ్డి బాలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ లకిరెడ్డి హనిమి రెడ్డి, చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి సుమారు కోటి రూపాయల విలువైన ఉపకారవేతనాలు అందజేశారని తెలిపా రు.మీరుకూడా బాగా చదువుకొని ఇంజనీరింగ్ లో ఆ ఉపకార వేతనాలు పొందాలని ఆకాంక్షించారు.మాదాల బుల్లియ్య మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో బైపీసీ గ్రూప్ చదువుతున్న విద్యార్థిని పఠాన్ సాజిదా కు కాటమనేని వెంకటేశ్వరరావు రూ.10 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చనమోలు వర ప్రసాద్, ఏ.విట్టల్ బాబు, సెక్రటరీ జూలకంటి ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నే శ్రీనివాసరావు,వి.సూర్య నారాయణ, చనమోలు రామారావు, తులసి, రవి బాబు, సురేష్ బాబు,మోస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదానికి గుర్తింపు



**కాకినాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** అన్నవరంలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదానికి ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) గుర్తింపునిస్తూ జారీ చేసిన ధృవపత్రాన్ని మంగళవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ చేతుల మీదుగా జెఎన్టియుకె ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ గారు, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్ ఆధ్వర్యంలో ఎంపి క్యాంప్ ఆఫీస్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ జెఎన్టిటియుకె, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ఆర్థిక సహకారంతో 2014లో స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీలో ఆహార నాణ్యతా పరీక్షల కోసం ఏర్పాటుచేసిన ప్రయోగశాల విజయవంతంగా నడుస్తోందన్నారు. రాష్ట్రంలో అన్నవరం దేవస్థానం ప్రసాదం తయారీకి మొట్టమొదటిసారిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు లభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ధృవపత్రాలు జారీ చేసేలా తగిన చర్యలు చేపట్టాలని ఉపకులపతికి సూచించారు.ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ఎబిఎల్, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ గుర్తింపుతో కూడిన ప్రయోగశాల కాకినాడ జెఎన్టియుకెలోని ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ ఒక్కటేనన్నారు. అన్ని ఆహార పరిశ్రమలకు జెఎన్టియు-ఎకెలో నాణ్యతా పరీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ ధృవీకరణ పత్రాన్ని దేవస్థానం యొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి ప్రధానం చేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్ జారీలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఫాస్టాగ్ ట్రైనింగ్ ఫార్టనర్గా జెఎన్టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొ.ఎం.రమేష్ కీలకపాత్ర పోషించగా కాకినాడ అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ బి.శ్రీనివాసరావు తన వంతు సహకారం అందించారు. అదేవిధంగా జెఎన్టియుకె యూనివర్శిటీకి ఖేలో ఇండియా పథకంలో భాగంగా మంజూరైన 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ నిర్మాణానికి మొత్తం రూ.13.55 కోట్ల నిధులు అవసరం కాగా కేంద్ర ప్రభుత్వం రూ.9.50కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ట్రాక్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ని ఉపకులపతి కోరారు. అదేవిధంగా జెఎన్టియుకెలోని ఫుడ్ టెక్నాలజీ ప్రయోగశాల సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆహార పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వినియోగించుకునేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియుకె ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ. కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్, ఆదికవి నన్నయ యూనివర్శిటీ అనుబంధ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ హబీబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా బీహెచ్ఈఎల్ లో ఆధ్యాత్మిక వాతావరణం




**హైదరాబాద్,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఘనంగా పండుగ వాతావరణం లో కార్యక్రమం చాలా గొప్పగా బీహెచ్ఈఎల్ లో మురళీ శ్రీ శ్రీకృష్ణ మందిరం లో కమిటీ చైర్మన్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చైర్మన్ భేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యాదవ సోదరులకు, సోదరీమణులకు మరియు శ్రీకృష్ణ దేవదేవుని అభిమానించే ప్రతి ఒక్కరికి జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా రుక్మిణి సత్యభామ సమేతంగా శ్రీ మురళీకృష్ణ దేవాలయం నిర్మాణంలో దాతలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కోటి కోటి వందనాలు తెలియజేశారు. గోశాలను నిర్మాణం చేసి కావటి శ్రీ చంద్రశేఖర్ తల్లిదండ్రులు, మల్లయ్య యాదవ్ దంపతుల స్మారకార్థం గోవులను దేవాలయం నకు సమర్పించినందున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకను మిగిలిన దేవాలయ నిర్మాణమైన పనులను దాతలు సహాయంతో మనం పూర్తి చేద్దామని, యాదవ సమాజానికి శ్రీకృష్ణుని అభిమానించే ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జైశ్రీరామ్... జై శ్రీ కృష్ణ... నినాదంలతో దేవాలయం ప్రాంగణం మార్మోగుచుండగా గుడిలో అత్యంత వైభవంగా జన్మాష్టమి ఉత్సాహం నిర్వహించారు. శ్రీ కావటి చంద్రశేఖర్ యాదవ్ తండ్రి మల్లయ్య యాదవ్ తల్లితండ్రుల స్మారకార్థం గోశాల నిర్మాణం గావించి గోవులను శ్రీకృష్ణ దేవాలయం కు ఇవ్వటం జరిగింది జరిగింది. బీహెచ్ఈఎల్ ఉద్యోగస్తులు, శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి వివిధ ప్రాంతాల బస్తీల అభిమానులు, నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగింది. మురళీకృష్ణ దేవాలయం అభివృద్ధి చేయాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు. చిన్నారి పాపల డ్యాన్సులతో రుక్మిణి సత్యభామ శ్రీకృష్ణుల విశధారణలతో ఉత్సాహాన్ని రక్తి కట్టించారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు గురువులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పెద్దలకు అందరికీ వాళ్ల వంతు పిల్లలకు కూడా సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పురం మాజీ కార్పొరేటర్ పంట అంజన్న యాదవ్ ,గోకుల్ యూత్ ఫౌండర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేరుసు శ్రీధర్ యాదవ్, పి శివ యాదవ్, వెంకట్ రాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తో పాటు మాజీ కౌన్సిలర్ బిహెచ్ఎల్ యొక్క సీనియర్ బీసీలకుముఖ్య నాయకుడు రామస్వామి యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, లింగంపల్లి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ యాదవ్, గౌడ సంఘం కార్యదర్శి బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు శ్రీరామకృష్ణ గౌడ్, బసవరాజు యాదవ్, పాములేటి యాదవ్, నాయకులు అభిమానులు కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. చిన్నారులకు బాలబాలికలకు డ్యాన్స్ ప్రోగ్రాం తో పాటు మిగతా కార్యక్రమాలు నిర్వహించి నందున బహుమతి ప్రధానోత్సవం జరిగింది. బాలికలకు బాలురకు బహుమతులు అందజేశారు. పెద్దలు యాదవ సమాజం భోజనాలు అందరికీ ఏర్పాటు చేశారు.

## కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు కి ఘన నివాళులర్పించిన మండల కూటమినేతలు



**కోడూరు,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** కమ్యూనిస్టు నాయకుడు కీర్తిశేషులు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు గారి 4వ వర్ధంతి సందర్భంగా ఈరోజు కోడూరు మండలం దింటిమెరక గ్రామంలో వారి నివాసం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు. వీరితో పాటు గోగినేని సోమశేఖర రావు, ముద్దినేని చంద్రరావు, దేవన బోయిన వెంకటేశ్వరరావు, ఇజ్జినేని శివాజీ, చల్లపల్లి నారాయణ ప్రసాద్ ,గుమ్మడి రవీంద్ర, జొన్నగడ్డ గోపాలరావు, జనార్దనావు తదితరులు పాల్గొని చల్లపల్లి శ్రీనివాసరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కేబుల్ వైర్లు దొంగలు అరెస్ట్




**కంకిపాడు,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** ఈనెల 25వ తేదీన కంకిపాడు మండలం కంకిపాడు గ్రామం నుండి గొడవర్రు వెళ్ళు మార్గంలో లాకులు వద్ద వంతెన పై బిఎస్ఎన్ఎల్ కు చెందిన కేబుల్ వైర్లను కట్ చేసి దొంగలించిన కేసు లో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ సందీప్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దొంగలించిన వారిని అరెస్టు చేసి విచారించిన సమయంలో కంకిపాడులో దొంగతనంతో పాటు గుడ్లవల్లేరు లో కూడా బిఎస్ఎన్ఎల్ వైర్లను కత్తిరించి దొంగతనం చేసినట్టు విచారణలో తెలిసింది. వీరి వద్దనుండి సుమారు లక్ష రూపాయలు విలువగల వైరును స్వాధీనం చేసుకున్నాము. వీరు ముగ్గురు ఏలూరు కి చెందిన గుంజే యాకోబు రాజు , తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, గాలి అంజి అనువారుగా గుర్తించి వీరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని తెలిపారు. త్వరితగతిన కేసును చేదించిన కంకిపాడు ఎస్ఐ సందీప్ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.



గోకులాష్టమి వేడుకలలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో డైనమిక్ అడ్వకేట్ పి.ఎన్.పి. యాదవ్ ను ఆశీర్వదిస్తున్న షిరిడి సాయిబాబా దేవస్థానం పూజారులు -మార్కాపురం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :

# తడి, పొడి చెత్త వేర్వేరుగా ఉండాలి



**కాకినాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు నగర ప్రజలు సహకరించాలని, ముఖ్యంగా నగరంలోని అపార్ట్మెంట్ వాసులు, ఇతర గృహాల వారు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేసి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. అలాగే చెత్త సేకరణ విషయంలో నిర్లక్ష్యం వద్దని,ముఖ్యంగా తడి, పొడి చెత్త సేకరణ వేర్వేరుగా చేపట్టాలని కమిషనర్ భావన శానిటర్ సూపర్ వైజర్, ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా మంగళవారం కమిషనర్ దేవాలయం వీధి, రాజాజీ వీధుల్లో పర్యటించారు. అక్కడ ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. తడి,పొడి చెత్త సేకరణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ రాంబాబు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాచరికపు పోకడలకు స్వస్తి

**విజయవాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** కోర్టుల్లో జడ్జిల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటీష్ కాలపు రాచరికపు పోకడలకు స్వస్తి పలకనున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ , స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా ప్రతిపాదనలు సిద్ధం చేసారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఉండేలా చర్యలు ప్రారంభించారు. సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్య అధికారులే అన్న భావన కలిగేలా రెవెన్యూ శాఖలో మార్పులకు బీజం పడింది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా తదనుగుణ సర్కులర్ జారీ చేయనున్నారు.




# అమ్మో...! ఆర్ఎంపి డాక్టర్లా...?

● పట్టించుకోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

- అవసరం ఉన్నా లేకున్నా..రక్త పరీక్షలు
- డెంగ్యూ, టైఫాయిడ్ లక్షణాలంటూ రోగులను భయపెడుతున్న వైనం
- అధిక మోతాదులో సూది మందు, మందులు వాడకం.
- మెడికల్ షాపులను తనిఖీ చేయని డ్రగ్ ఇన్స్పెక్టర్లు

పేరుకే ఆర్ఎంపి డాక్టర్స్. వారు చేసే వైద్యం ఎంబీబీఎస్ డాక్టర్స్ ను మరిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. అదేంటని అనుకుంటున్నారా? నిజమే వారి సంపాదన రోజుకు వేల రూపాయ ల్లో ఉంటుందంటే నమ్మ శక్యం కాదు. సంపాదనే ధ్యేయంగా క్లినిక్ లు నడుపుతున్నారు.రోగమేదో తెలియదు, రోగి చెయ్యి పట్టుకుంటారు రోగిని రెండు వైపుల కు తిప్పుతూ స్టెతస్కోపుతో పరీక్షిస్తారు. అయినా రోగం ఏమిటో చెప్పరు. తరువాత రక్త పరీక్ష చేయాలం టారు.వారు సొంతగా నడుపుతున్న లేదా తనతో లింక్ ఉన్న రక్త పరీక్ష కేంద్రానికి వెంటనే వెల్లమని సలహా ఇస్తారు.కొంతమంది ఆర్ఎంపి, పి ఎం పి లైతే డిజిటల్ పరికరాలు దగ్గర పెట్టు కొని తామే రక్త పరీక్ష చేసి రోగుల నుంచి వందల రూపాయలు దండు కుంటున్నా రు.తరువాత రోగితో నీకు వైరల్ ఫీవర్ వచ్చిందనో లేక చికిన్ గున్య, డెంగ్యూ, టైఫాయిడ్ లేదా మలేరియా వ్యాధి లక్షణాలు కనబడుతున్నాయనో చెప్పి భారీ ఎత్తున ప్రిస్క్రిప్సన్ (మందుల చీటి) వ్రాసిస్తారు.ఈ మందులు క్రమం తప్పకుండా వాడి మళ్ళీ వారం తర్వాత కనిపించండని చెప్పి పంపిస్తారు. వారం రోజుల తర్వాత ఆ రోగి వచ్చి డాక్టర్ గారు నాకు జబ్బు నయం కాలేదని చెప్పడంతో చెయ్యాల్సిందంత చేశాను. ఇలా కాదు కాని విజయవాడలో నాకు తెలిసిన మంచి డాక్టర్ ఉన్నారు. ఆయన దగ్గర కు వెళ్ళండి రోగం త్వరగా తగ్గిపోతుందని చెప్పి వారిచ్చే కమీషన్ల కు కక్కుర్తి పడుతున్నారు.ఈ వారం రోజులలో ఆ రోగి నుంచి వేల రూపాయ లు గుంజుతారు.ఇలా పేదల ఆరోగ్యంతో ఆర్ఎంపిలు చెలగాటం ఆడుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల లోకెలితే........



**మైలవరం,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మండలంలో కొంత మంది ఆర్ఎంపి బోర్డులు తగిలించుకొని తెలిసీ తెలియని వైద్యం చేస్తూ అమాయక ప్రజల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటు న్నారు.జ్వరంతో క్లినిక్ లకు వచ్చే రోగులకు నొప్పి తెలియ కుండా చెరుకు గడలను సమిలి పీల్చి పిప్పి చేసినట్లు రోగులను ఆర్ఎంపి లు పీల్చి పిప్పి చేస్తున్నారు.ప్రాథమిక వైద్యం చేయాల్సిన ఆర్ఎంపిలు ఎంబీబీఎస్ వైద్యులు మాదిరిగా ఖరీదయిన మందులు వాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.మైలవరం టౌన్, పరిసర గ్రామాలలో క్లినిక్ లు నడుపుతు న్న చాలా మంది ఆర్ఎంపి, పి ఎం పి లు ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా సొంతగా మెడికల్ షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.ప్రైవేట్ మెడికల్ రిప్రజెంటెటివ్ లు ఉచితంగా ఇచ్చే శాంపిల్స్ ను కూడా కాసుల కక్కుర్తి తో రోగులకు అంటగడుతున్నారు.ఎక్కువ మార్జిన్ వచ్చే వివిధ రకాల కంపెనీలకు చెందిన నాసిరకం మందుల వాడకంపైనే ఆర్ ఎం పి లు ఆసక్తి చూపుతున్నారు. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది.మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విష జ్వరాలు డెంగ్యూ, చికెన్ గున్య,టైఫాయిడ్, మలేరియా భారిన పడి పెద్దలు,పిల్లలు సైతం మంచంలో మూలుగుతున్నారు. అయినా అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్లయినా లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు.

### మెడికల్ షాపుల్లో కనిపించని ఫార్మసిస్టులు:

మెడికల్ షాపులలో ఫార్మసిస్టులు మాత్రమే డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ (మందుల చీటి)ని చూసి మందులు ఇవ్వాలి. కానీ మైలవరం టౌన్,పరిసర గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ ఎం పి క్లినిక్ లకు చెందిన మెడికల్ షాపులలో 90 శాతం పైగా షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండానే రోగులకు మందులు ఇస్తున్నారు.కొన్ని మెడికల్ షాపులలో అయితే ఎం ఆర్ పి కాకుండా వారికి ఇష్టమొచ్చినట్లుగా రేట్లు వేసి మందులు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపులను తనిఖీలు కూడా చేయడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నడుపుతున్న ఆర్ఎంపిలపై తగిన చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# గుడివాడ మండలం లో పర్యటించిన జల్ జీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యులు





**గుడివాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** రూరల్ మండలం లోని బిళ్ళపాడు, చౌటుపల్లి మరియు చిరిచింతల గ్రామాలను జల్ జీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యులు కె. రాఘవేంద్ర, కె. సుధీర్ కుమార్ లు క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో సరఫరా చేయబడు తున్న త్రాగు నీరు మరియు శానిటేషన్ పనులను తనిఖీ చేసి స్కూల్స్ మరియు అంగన్వాడీలోనీ పిల్లల యొక్క హెల్త్ కండిషన్ పై ఆరా తీశారు. అనంతరం ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా నీటి నాణ్యతను చూచీవీ, అంగనవాడి సిబ్బంది సమక్షంలో తనిఖీ చేసి సురక్షితంగా వచ్చిన వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. అలాగే గ్రామంలో అమలైన జీజీవీ, పైప్ లైన్ పనులపై తమ సంతృప్తి వ్యక్తపరిచి ఇంకను టాప్ కనెక్షన్స్ ఇవ్వాల్సిన లబ్ధిదారులు ఎవరైనా ఉన్నచో వారికి నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచనలు జారీ చేశారు. చివరగా గుడివాడ డివిజన్ ఆఫీసు నందు గల కెమికల్ ల్యాబ్ ను సందర్శించి నీటి నమూనాలను పరీక్షించే తీరును క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై తమ సంతృప్తినీ వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో RWS SE వెంకటరమణ, RWS DEE వి. శ్రీనివాసరావు, RWS AE అట్లూరి వెంకటేశ్వరరావు, చౌటుపల్లి సర్పంచ్ రమ్య, చిరిచింతల సర్పంచ్ వీర రాఘవయ్య, బిళ్ళపాడు స్పెషల్ ఆఫీసర్ అనంతలక్ష్మి, =ఔ ఱూఖ సభ్యులు రామకృష్ణ చార్యులు, పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, హరికృష్ణ, అనుల, పూర్ణచంద్రరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు =ఔ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు లో ఉపాధి హామీ పథకం పనులపై గ్రామ సభ

**జి.కొండూరు,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** మండలంలోని కోడూరు గ్రామంలో 2023 -24 సంవత్సరంలో జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఆ గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ బృందం గత ఐదు రోజుల నుంచి సామాజిక తనిఖీ లు నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభ లో జిల్లా రిసోర్స్ పర్సన్ (DRP), స్టేట్ రిసోర్స్ పర్సన్ (SRP) లు మరియు అబ్జర్వర్ గా వ్యవహరించిన మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ లు 2023 -24 సంవత్సరంలో జరిగిన అభివృద్ధి పనులు,కూలీలకు చెల్లించిన డబ్బులు తదితర అంశాలపై గ్రామస్తు లకు



వివరించారు.

# గుడివాడ అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వామ్యులు కావాలి..

● గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దంపతులను ఘనంగా సన్మానించిన ఎన్నారైలు.. ● మీట్ అండ్ గ్రేట్ పేరుతో నిర్వహించిన సన్మాన సభలో భారీగా పాల్గొన్న ఎన్నారైలు.. మరియు టిడిపి-జనసేన-బిజెపి పార్టీల నేతలు..





**గుడివాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన వెనిగండ్ల రాము సన్మాన కార్యక్రమాన్ని అట్లాంటా నగరంలో మీట్ అండ్ గ్రేట్ పేరుతో ఫ్రెండ్స్ ఆఫ్ రాము ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వగృహం నుండి ఎమ్మెల్యే రాము -సుఖద దంపతులతో ఎన్నారైలు అట్లాంటా నగర వీధుల్లో టిడిపి జెండాలతో భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం సన్మాన కార్యక్రమం జరుగుతున్న సంక్రాంతి ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చిన రాము దంపతులను టపాసులు కాలుస్తూ, డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాము దంపతులు సభ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన వెంటనే.. జై వెనిగండ్ల రాము నినాదాలతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. సభలో పాల్గొన్న వారిని ఆత్మీయంగా పలకరిస్తూ సభా వేదిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే రాము శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తూ సన్మాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిత్రులతో పాటు, సభలో పాల్గొన్న పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గుడివాడలో రాము సాధించిన అఖండ విజయాన్ని కొనియాడారు. ముఖ్యంగా గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిలో తాము తప్పకుండా భాగస్వామ్యం అవుతామని సభా వేదికగా పలువురు ఎన్నారైలు ప్రకటించారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టేలా గుడివాడ ప్రజల ఆశీస్సులతో రికార్డు స్థాయి విజయం సాధించడం తనకు సంతోషంగ ఉందని అన్నారు. ఇప్పటి నుంచే తనపై అస్సలు బాధ్యత మొదలైందని.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. ఇకపై నా జీవితమంతా గుడివాడ ప్రజలతో కలిసి సాగుతుందని సభా వేదికగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -సుఖద దంపతులను ఎన్నారైలు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్నారైలు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వైభవపేతంగా కృష్ణాష్టమి వేడుకలు..

● స్వామివారినీ దర్శించుకొని.. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి నేత 'తులసి బాబు'..





**గుడివాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** స్థానిక కాకర్ల వీధిలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు విశేష అభిషేకాలు నిర్వహించారు. వేడుకల్లో టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు స్వామివారినీ దర్శించుకొని శ్రీ కృష్ణాష్టమి పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తులసి బాబు, టిడిపి నాయకులకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా.. దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ముందుగా దేవస్థానంలోని తులసి కోటకు తులసి బాబు నీళ్లు పోస్తూ పూజలు చేశారు. అనంతరం దేవస్థాన గాలిగోపరానికి రంగులు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, నిర్మాణం పూర్తి చేసుకున్న దేవస్థాన సామాగ్రిని భద్రపరిచే గదిని తులసి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల దేవస్థానంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని.. జగద్గురు శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభక్షంగా ఉండాలని ఈ సందర్భంగా తులసి బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జోగా బాలకృష్ణ, టిడిపి నాయకులు జగన్ బాబాయ్, చిట్టిబాబు, భక్తులు దండమూడి సీతారామస్వామి, ఏలూరు వీరయ్య, మరిదు శ్రీనివాస్, వేద పండితులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిథి, నక్షత్రం ప్రకారం.. నేడు వైష్ణవాలయయల్లో భక్తి శ్రద్ధలతో.. శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

● గుడివాడ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..





**గుడివాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాథపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా శ్రీ కృష్ణ స్వామి వారికి కృష్ణాష్టమి (వైష్ణవ సంప్రదాయం) ప్రకారం ఉదయం పంచామృత అభిషేకం అలంకరణ మరియు విశేష పూజలు మరియు ప్రత్యేకించి మహిళా మూర్తులచే శ్రీకృష్ణ పరమాత్మ కి 52 భక్తి కీర్తనలు మరియు 54 ప్రసాదం నివేదన సమర్పణ అతి వైభవముగా నిర్వహించారు. తిథి మరియు నక్షత్ర దినాల ప్రకారం నేడు వైష్ణవ సాంప్రదాయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని దేవస్థాన ఈ.వో నటరాజన్ షణ్ముగం తెలియజేశారు. ముందుగా దేవస్థాన ధర్మకర్తల కమిటీ మాజీ చైర్మన్ చలసాని ఇందిరా రమణారావు, ఈ.వో షణ్ముగం, భక్తులు స్వామి వారి పూజ ద్రవ్యములతో ఊరేగింపుగా దేవస్థానంలో ప్రదక్షిణలు నిర్వహించారు. వేద పండితులు వేదాంతం అప్పలాచారి పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆండాళ్ గోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవ తోనే..
# హోమియో కళాశాలలో పిజి కోర్సులకు అనుమతి !

● వైసీపీ పాలన లో వసతుల లేమితో.. పి.జీ కోర్సులు రద్దు.. ● ఢిల్లీ స్థాయిలో కృషి చేసి అనుమతులు సాధించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,ఆగష్టు 27 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవ తోనే.. స్థానిక డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలలో 2024 -25 వార్షిక విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులకు అనుమతులు ఇస్తూ... జాతీయ హోమియో మండలి ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక టీడీపీ ఆఫీస్ (ప్రజావేదిక) లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ నాయకులు డా॥ గోర్జి సత్యన్నారాయణ లతో కలిసి మాజీ ఛైర్మన్ యలవర్తి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో వసతులు లేమీ మరియు ప్రొఫెసర్ల కొరతతో హోమియో కళాశాలలో 24 పీజీ కోర్సు సీట్లను నిలుపుదల చేశారన్నారు. ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర ఉన్న గుడివాడ హోమియో కళాశాలలో అకస్మాత్తుగా పి.జీ సీట్లను రద్దు చేయడంతో తామంత నష్టపోతున్నా మంటూ ఇటీవల ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ను కాలేజీ విద్యార్థులు కలిసి ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు రోడ్డులోని కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ప్రిన్సిపల్ రమాదేవితో కోర్సు రద్దుకు గల కారణాలపై చర్చించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి ఆయుష్ కమిషనర్ రాజేంద్ర కుమార్ తో ఎమ్మెల్యే రాము మాట్లాడటం.. అనంతరం ఢిల్లీ లోని జాతీయ హోమియో మండలి అధికారులతో సమస్య పరిష్కారానికి సంప్రదించారు. ఉన్నత స్థాయిలో ఎమ్మెల్యే రాము చేసిన కృషి ఫలితంగా స్పందించిన చీజు అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని.. హోమియో కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులను అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేశారనీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, పార్టీ నాయకులు పోలాసీ ఉమా, కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188